చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

నిజామాబాద్
గురువారం
26.2.2026

సంపుటి : 16 సంచిక: 150
పేజీలు: 6 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్


## పాక్ ఆటగాళ్లకు నిరసన సెగ



పొట్టి ప్రపంచకప్‌లో భాగంగా సూపర్-8లో ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఓడిన అనంతరం పాకిస్థాన్ క్రికెటర్లకు స్వదేశంలో నిరసన సెగ తగులుతున్నది. ఈ మ్యాచ్‌లో ఓటమితో పాక్ సూపర్-8 ఆశలు దాదాపుగా ఆవిరయ్యాయి. దీంతో పాక్ క్రికెటర్లతో పాటు సారథి సల్మాన్ అలీ అఘా కుటుంబాలను టార్గెట్ చేస్తూ కొంతమంది నెటిజన్లు అభ్యంతకర పదజాలంతో సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు.అఘా, అతడి భార్య, కుమారుడిని దూషిస్తూ పోస్టులు పెట్టారు. దీనిపై అఘా భార్య సబ్బా మన్జైర్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో స్పందిస్తూ.. 'నన్ను, అమాయకుడైన నా కొడుకును తిట్టినంత మాత్రానా ప్రపంచకప్‌లో పాకిస్థాన్ టైటిల్ గెలువదు' అని రాసుకొచ్చింది.

# రైతన్నల ఉసురుపోసుకుంటున్న కాంగ్రెస్ సర్కార్



చట్టం, హైదరాబాద్ :

రైతుల కన్నీళ్లతో పునాదులు నిర్మించుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించినట్లు చరిత్రలో లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు (Harish Rao ) అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల ( Farmers ) ఉసురు పోసుకుంటోందని ట్విటర్‌లో ఆరోపించారు. ఓట్ల కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. పాలకుల విలాసాలకు, బడా కాంట్రాక్టర్ల కమీషన్లకు ప్రజాధనాన్ని మంచినీళ్లలా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ఫిబ్రవరి 4న మిర్యాలగూడ బహిరంగ సభలో మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబంధు జమచేస్తాం. ఇప్పటికే నిధులు సమకూర్చుకున్నామని ముఖ్యమంత్రి ప్రగల్భాలు పలికారని పేర్కొన్నారు. పత్రికల్లో లీకులు ఇచ్చి అనుకూల వార్తలు రాయించుకున్నారని, తీరా ఎన్నికల కోడ్ ముగిసి పది రోజులు దాటుతున్నా రైతుబంధు ఊసే లేదని అన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లోనూ రైతు బంధుపై ఉలుకు లేదు, పలుకు లేదని వెల్లడించారు.

### రైతుబంధుకు ఎగనామం

ఎన్నికల ముందు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని రైతులను నిలువునా మోసం చేసి, ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసమే రైతుబంధు పేరుతో నాటకాలు ఆడుతుందని అన్నారు. రైతులకు సకాలంలో రైతుబంధు ఇవ్వడానికి నిధులు లేవంటున్న రేవంత్ రెడ్డి , మూసీ సుందరీకరణకు వేల కోట్లు, సుందరీకరణలో భాగంగా కూల్చే ఇండ్లకు వేల కోట్లు పంచిపెట్టడానికి, మూసీలో పార్కులు కట్టడానికి వేలకోట్లు ఎక్కడినుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. ఫోర్త్ సిటీ పేరుతో భూసేకరణకు , రోడ్ల నిర్మాణానికి వేల కోట్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు.

### కమిషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు

ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడా కాంట్రాక్టర్లకు కమిషన్ల కోసం 25 వేల కోట్ల బిల్లులు చెల్లించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. ఢిల్లీ పెద్దలకు మూటలు పంపడానికి వేల కోట్లు ఉంటాయి కానీ, కష్టాల్లో ఉన్న రైతన్నకు రైతుబంధు ఇవ్వడానికి మాత్రం చేతులు రావా? అంటూ నిలదీశారు.

ఒకవైపు ఇనుప కంచెలు లేని ప్రజా పాలన అని గొప్పలు చెప్తూనే.. ముఖ్యమంత్రి నివాసముంటున్న జూబ్లీహిల్స్ లో వందల కోట్లతో ప్యాలెస్ లాంటి క్యాంప్ కార్యాలయం కట్టుకుంటున్నారని విమర్శించారు. క్యాంప్ ఆఫీస్ చుట్టూ బలమైన ఇనుప కంచెల కోసమే 9 కోట్లు ఖర్చు చేస్తున్నారని దీనిని బట్టి మీ ఏడో గ్యారెంటీ ప్రజాస్వామిక పాలన ఎంత గొప్పగా వర్ధిల్లుతుందో అర్థమవుతోందని అన్నారు.ప్యాలెస్ పక్కనే రూ. 5 కోట్లతో ఫుట్ బాల్ ఆడుకోవడానికి ప్రత్యేకంగా కోర్టు కట్టుకుంటున్నారని, అందాల పోటీలకు, ఫుట్ బాల్ మ్యాచ్ లకు వందల కోట్లు ఖర్చు పెడుతూ, అన్నంపెట్టే రైతన్న నోట్లో మాత్రం మట్టి కొడుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న మోసపూరిత వైఖరిని, అన్నదాతలను పెడుతున్న తిప్పలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా పగటివేషాలు, ఓట్ల కోసం నాటకాలు కట్టిపెట్టి, రైతులందరికీ రైతుబంధు నిధులు విడుదల చేయాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

## టెక్ కంపెనీలకు ఏఐ ముప్పు.. కుప్పకూలనున్న ఐటీ రంగం



- ఏఐ ఆటోమేషన్‌తో 2028 నాటికి భారీగా పెరుగనున్న నిరుద్యోగం
- సిట్రినీ పరిశోధనా సంస్థ నివేదిక

చట్టం , న్యూఢిల్లీ

వేదిక దేశంలోని ఐటీ రంగంలో కలకలం రేపింది. ఆ రిపోర్ట్ దెబ్బకు స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. కృత్రిమ మేధస్సు (ఏఐ) భయంతో స్టాక్‌మార్కెట్‌లో ఈక్విటీల అమ్మకాలు రికార్డు స్థాయిలో చోటుచేసుకున్నాయి. ఒక్క మంగళవారం నాడే భారతీయ టెక్ కంపెనీల నుంచి దాదాపు రూ.10 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయాయి. ఆంథ్రోపిక్ క్లాడ్ కోడ్‌తోపాటు సిట్రినీ నివేదికలే ఈ పరిణామాలకు కారణమని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 'ది 2028 గ్లోబల్ ఇంటెలిజెన్స్ క్రైసిస్' శీర్షికతో ప్రచురితమైన ఆ నివేదిక భారత ఐటీ రంగం అత్యంత వేగంగా కుప్పకూలనున్నట్టు అంచనా వేసింది.ఏఐ ఆటోమేషన్ కారణంగా 2028 నాటికి దేశంలో భారీగా నిరుద్యోగం పెరుగుతుందని, దేశంలో ఆర్థిక అస్థిరత్వం ఏర్పడుతుందని పేర్కొంది. ముఖ్యంగా భారతీయ టెక్ దిగ్గజాలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలకు ముప్పు తప్పదని హెచ్చరించింది. వీటి బిజినెస్ మాడల్స్ ఏఐ ఆధారిత ఆటోమేషన్ కారణంగా ధ్వంసమయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఏటా 200 బిలియన్ డాలర్ల మేర ఎగుమతులు చేసిన భారతీయ ఐటీ రంగం.. ఆయా సంస్థలు తక్కువ ఖర్చుతో వచ్చే ఏఐ కోడింగ్ ఏజెంట్లను ఉపయోగించడం ప్రారంభించడంతో ఒక్కసారిగా కుదేలయ్యిందని ఎత్తిచూపింది. సీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలు ఇప్పటికే 2027 నాటికి చేయాల్సిన ఎగుమతి కాంట్రాక్ట్‌లను కోల్పోతున్నాయని తెలిపింది. ఏఐ ఎంతో మెరుగుపడటమే కాకుండా చౌకగా లభిస్తున్నదని, దీంతో కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటిస్తూ.. ఆ సొమ్ముతో మరింత ఏఐ సామర్థ్యాన్ని కొనుగోలు చేస్తున్నాయని ఆ నివేదిక తెలిపింది. ఈ ప్రక్రియ కారణంగా మరింతమంది ఉద్యోగులు కోల్పోతున్నారని పేర్కొన్నది. మరోవైపు ఏఐలో కీలకంగా ఉన్న ఎన్విడియా, టీఎస్ఎం వంటి సంస్థలు లాభాలు గడిస్తున్నాయని వివరించింది.



## న్యాయవ్యవస్థను అప్రతిష్ఠపాలు చేసే ఏ చర్యనూ సహించం

- న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సీరియస్
- ఇది ఉద్దేశపూర్వక చర్యగా కనిపిస్తున్నదని వ్యాఖ్య
- ఎన్‌సీఈఆర్‌టీ వివాదంపై సుమోటోగా విచారణ
- వివాదాస్పద పాఠ్యాంశాన్ని ఉపసంహరించిన ఎన్‌సీఈఆర్‌టీ
- 8వ తరగతి సోషల్ సైన్స్ పుస్తకం విక్రయాలు బంద్

చట్టం, న్యూఢిల్లీ

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) 8వ తరగతి సాంఘిక శాస్త్రంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి' అంశంపై పాఠ్యాంశాలను చేర్చడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. న్యాయవ్యవస్థకు సమగ్రతకు కళంకం, అపకీర్తి తేవడానికి ఎవరినీ అనుమతించబోమని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. న్యాయ వ్యవస్థను కించపరిచేలా ఉన్న ఈ చాప్టర్ విషయాన్ని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీ తదితరులు ప్రస్తావించి, ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించాలని చేసిన విజ్ఞప్తి మేరకు సీజేఐతో పాటు న్యాయమూర్తులు జోయ్‌మాల్య బాగ్చీ, విపుల్ ఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం కేసును సుమోటోగా స్వీకరించింది. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాల్లో న్యాయవ్యవస్థ గురించిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను న్యాయవాదులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సోషల్ సైన్స్ కొత్త పాఠ్య పుస్తకాలలో 'న్యాయ వ్యవస్థలో అవినీతి' పేరుతో ఒక చాప్టర్‌ను పెట్టారు. న్యాయమూర్తులు కేవలం కోర్టులో వారి ప్రవర్తనకు మాత్రమే కాకుండా కోర్టు వెలుపల వారు ఎలా ప్రవర్తిస్తారో కూడా నియంత్రించే ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉంటారని అందులో పేర్కొన్నారు. 'ఈ వ్యవస్థలో సభ్యులుగా ఉన్న మేము 8వ తరగతి విద్యార్థులకు ఇలా న్యాయ వ్యవస్థలో అవినీతి గురించి చెప్పడం మమ్మల్ని చాలా ఇబ్బంది పెట్టింది. ఈ అధ్యాయం మా వ్యవస్థకు పూర్తిగా అపకీర్తిని ఆపాదించేలా ఉంది' అంటూ కపిల్ సిబల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఈఆర్‌టీ ఎంపిక చేసిన విధానాన్ని సింఘ్వీ విమర్శించారు. 'వారు దేశంలో మరెక్కడా అవినీతి లేదని భావించారు. బ్యూరోక్రసీ, రాజకీయాలు, ప్రజా జీవితం, ఇతర సంస్థల్లో అవినీతి గురించి ఒక్క మాట కూడా లేదు' అని అన్నారు.

**సీజేఐ సీరియస్**

సిబల్ ప్రస్తావించిన అంశంపై తనకు పూర్తి అవగాహన ఉందని, దీనిపై ఇప్పటికే పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, ఇతరుల నుంచి తనకు ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు రావడం కలవరపెట్టిందని సీజేఐ సూర్యకాంత్ అన్నారు. దీనిని సుమోటోగా స్వీకరించాలని కపిల్ విజ్ఞప్తి చేయగా, 'దీనిపై నాకు పూర్తి అవగాహన ఉంది. మొత్తం న్యాయవ్యవస్థకు సంబంధించిన అంశం ఇది. ఉద్దేశపూర్వక చర్యగా ఇది కనిపిస్తున్నది. ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నవారైనా, న్యాయవ్యవస్థను అప్రతిష్ఠపాలు చేసేందుకు నేను అనుమతించబోను. స్వయంగా నేనే ఈ అంశాన్ని పరిశీలిస్తాను' అని సీజేఐ పేర్కొన్నారు. దీనిని ఎలా డీల్ చేయాలో తనకు తెలుసునని అన్నారు. ఈ విషయాన్ని లేవనెత్తిన న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


**అమ్మకాలు నిలిపివేసిన ఎన్‌సీఈఆర్‌టీ**

పాఠ్య పుస్తకంలోని ఒక చాప్టర్‌పై వివాదం వచ్చిన క్రమంలో ఎన్‌సీఈఆర్‌టీ బుధవారం నుంచి 8వ తరగతి సోషల్ సైన్స్ పుస్తకం అమ్మకాలను నిలిపివేసింది. 'న్యాయ వ్యవస్థలోని వివిధ స్థాయిల్లో అవినీతిని ప్రజలు చవిచూస్తున్నారు. పేదలు, వెనుకబడిన వారికి ఇది న్యాయం పొందడంలో సమస్య మరింత తీవ్రతరం చేస్తుంది. అందువల్ల కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో విశ్వాసాన్ని పెంపొందించడానికి, పొందడానికి నిరంతరం ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఆ చాప్టర్‌లో పేర్కొన్నారు.

## రామోజీ ఫిలిం సిటీ లో ఏరీష్ ఆగ్రో ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవ్

- రబీ పంటల ఉత్పధకతను పెంచడం ప్రధాన ఉద్దేశం
- సి ఎం డి డాక్టర్ రాహుల్ మిర్చాందాని

చట్టం, శంషాబాద్



మోజీ ఫిలిం సిటీ లో ఎరిస్ ఆ గ్రో ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీలో గురువారం రామోజీ ఫిలిం సిటీ లో ఆగ్రో ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఎం డి డాక్టర్ రాహుల్ మిర్చాందాని మాట్లాడుతూ ఎరిస్ ఆగ్రో నిర్వహించిన రబీ ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవ్ 2026 కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రబి పంటల ఉత్పాదకతను పెంచడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, స్థిరమైన వ్యవసాయం ఆక్వారంగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నూతన ఉత్పాదకాలైన ఆగ్రోమిన్ మ్యాక్స్ హెచ్ డి, ఎరిస్ ప్రో లిక్విడ్, ఏరిష్ ట్రిలియాన్, ఏరీస్ సిలిక, ఏరియల్ మల్టీ ప్రో, ఎరిశౌర్య ప్లస్ బ్యాటరీ, ఫెర్టిలైజర్ బ్రాడ్ మాస్టర్, వేర్ ఇస్ సాయిల్ టెస్ట్ కిట్, నేడు ఆవిష్కరించబడ్డాయి అని తెలిపారు. సీఎం డి డాక్టర్ రాహుల్ మిర్చందాని తెలిపారు. ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ సంస్థ రైతుల అభివృద్ధి కోసం, నూతన ఉత్పత్తిలు, నూతన టెక్నాలజీ, అందించడంలో తన సమర్థత మరోమారు వెల్లడించింది అన్నారు. ఈ కొత్త ఉత్పత్తులు రవి సీజన్ లో పోషక లోపాలు నివారించి అత్యధిక దిగుబడు లు సాధించేందుకు సహాయపడతాయని, సంస్థ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ జయప్రదీప్ సుబ్రహ్మణ్యన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి అవదా ని, టీ నాగేశ్వరరావు, ఎన్ రత్తయ్య, డీలర్లు, ఏరీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే రూ 6000 పెన్షన్ పెంచాలి



- బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు కోరుతూ డిమాండ్
- ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా.

చట్టం,షాద్ నగర్ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలపై భారీ ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి భుజంగారెడ్డి నేతృత్వంలో కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కే. వెంకట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు పూర్తవుతున్నప్పటికీ వికలాంగుల పెన్షన్‌ను రూ.6000కు పెంచే హామీ ఇంకా అమలు కాలేదని విమర్శించారు.20262027 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో వికలాంగుల పెన్షన్ పెంపు కోసం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2023 సంవత్సరం నుంచి సుమారు 24.85 లక్షల మంది కొత్త పెన్షన్‌ల కోసం ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 2005 చట్టాన్ని రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన (విబిజిర్ ఏఎంజి ) 2025 చట్టం వల్ల పని చేస్తున్న వికలాంగుల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని పేర్కొన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.34ను తక్షణమే అమలు చేయాలని కోరారు.వికలాంగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి పెన్షన్ పెంపుతో పాటు ఉపాధి, విద్య, వైద్యం రంగాల్లో సమగ్ర చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జారుకొని రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కె. యాదయ్య, మనీలా రవీందర్, మహేశ్, దశరథ్, జంగమ్మ, బోడ శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, సుగుణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

- తొలిరోజు 95.70 శాతం హాజరు
- పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్

చట్టం, నిర్మల్ ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల తొలిరోజు జిల్లాలో 95.70 శాతం హాజరు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. నిర్మల్ పట్టణంలోని శాంతినగర్‌లో గల ప్రభుత్వ జూనియర్ బాలబాలికల కళాశాలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పరీక్ష గదులను సందర్శించి, విద్యార్థులకు కల్పించిన వసతులను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని సూచిస్తూ, పరీక్ష కేంద్రాల్లోని సీసీ కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మొదటిరోజు పరీక్షకు మొత్తం 7,076 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, వారిలో 6,772 మంది (95.70%) హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల 304 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు ధృవీకరించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డి ఐ ఈ ఓ) పరశురాం, తహసీలార్ రాజు,



# ప్రభుత్వ పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లను అందజేసిన తాసిల్దార్



**చట్టం న్యూస్ ధర్పల్లి;** ధర్పల్లి మండలం లోని ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు, ధర్పల్లి తాసిల్దార్ శాంత బుధవారం పాఠశాలలో, పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పెన్సిల్లు స్కేల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , ధర్పల్లి ప్రభుత్వ పాఠశాలలో తన తండ్రి 1972లో ఉపాధ్యాయులుగా పని చేశారని, ఆయన సేవలకు గుర్తుగా, పాఠశాలకు తన వంతుగా ఏదైనా సహాయం చేయాలని ఉద్దేశంతో విద్యార్థులకు, వీటిని పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. తన తండ్రి ఉన్నత విద్యలు తమకు నేర్పించి తమ జీవితాలను బంగారం ఏం చేశారని ఆమె గుర్తు చేసుకున్నారు.విద్య భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగేందుకు విద్యార్థులకు కీలకమని ఆమె సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యే విధంగా కృషి చేయాలని , బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడమే లక్ష్యంగా, విద్యార్థులు ఉత్తీర్ణుల అవ్వాలనీ ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ శ్రీనివాస్, ఉప తాసిల్దార్ ప్రవీణ్, కుమార్, ఆర్ఐ. రాజేశ్వర్, ఎంఈఓ. రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్,పి ఆర్ టి యు అధ్యక్షుడు రాజారెడ్డి, రామ్ చందర్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో హుండీ ఆదాయం 2.82 లక్షలు



**చట్టం, బోధన్ :** శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో మహాశివరాత్రి సందర్భంగా మూడు నెలలకు సంబంధించిన హుండీల లెక్కింపు కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించబడింది. హుండీలో కానుకలు మొత్తం రూ. 2,82,950/ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ లెక్కింపు కార్యక్రమం దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల పర్యవేక్షణలో పారదర్శకంగా జరిగింది. లెక్కింపు ప్రక్రియలో బోధన్ పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని సహకారం అందించారు. ప్రతి రూపాయి సక్రమంగా లెక్కించి నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, అభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మూడు నెలల హుండీల ఆదాయం నమోదు కావడం భక్తుల విశ్వాసానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓ రాములు, గ్రామ పెద్దలు గంగాధర్ పట్వారి, ఆలయ అర్చకులు గణేష్ శర్మ, మహేష్ పాటక్, సిబ్బంది సుధాకర్, చంద్రకళ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న రొట్టెల శ్రీనివాస్ దంపతులు

- **ప్రతి ఇంటి నుండి భద్రాచల రామునికి గోటి తలంబ్రాలు వెళ్ళాలి**
- **భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**చట్టం సిద్దిపేట (దుబ్బాక) :** కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భద్రాచల రామయ్య కళ్యానానికి మేము సిద్ధం అంటూ రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ దంపతులు రామభక్తిని చాటుకుని, వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు కు తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ మన చేతులతో ఓలిచి అందించే ఈ తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల సీతారాముల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఈ గోటి తలంబ్రాలలో పాల్గొలని కోరారు. గోటి తలంబ్రాలు కావాలనుకునే వారు రామకోటి కార్యాలయంలో తీసుకోవాలని తెలిపారు.

# భావి భారత పౌరులకు ట్రాఫిక్ అవగాహన




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల స్మైల్స్ ది స్కూల్లో ట్రాఫిక్ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ప్రాణాలు కాపాడుదాం అనే నినాదంతో చిన్నారులు ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ యొక్క ప్రాముఖ్యత, జీబ్రా క్రాసింగ్ ఉపయోగం, యూటర్న్, స్టాప్ సిగ్నల్స్ అర్థం వంటి అంశాలను విద్యార్థులు వివరించారు. గ్రౌండ్‌లో ప్రత్యేక మార్కింగ్ చేసి, ప్లే కార్డులు పట్టుకుని ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరికీ సులభంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. మేనేజ్‌మెంట్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షబానా గౌహర్, డైరెక్టర్ రఫీ హాజీ విద్యార్థులను అభినందించారు. సమాజంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింధుజ, సింధూర, సన్నప్ప పాల్గొన్నారు.

# ముప్కాల్ మండల సర్పంచులకు శిక్షణ శిబిరం



**చట్టం ముప్కాల్ :** ముప్కాల్ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (NAC) కార్యాలయ భవనంలో ఈ శిక్షణ శిబిరం జరిగింది. గ్రామపంచాయతీల సమగ్ర నిర్వహణ, అభివృద్ధి పనుల అమలు, ప్రభుత్వ పథకాల పారదర్శక అమలు, నిధుల వినియోగం, గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై నిపుణులు సర్పంచులకు మార్గనిర్దేశం చేశారు. గ్రామాభివృద్ధి ప్రణాళిక తయారీ, గ్రామసభల నిర్వహణ విధానం, పారిశుద్ధ్యం మరియు తాగునీటి నిర్వహణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధిలో తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించేందుకు ఈ శిక్షణ ఉపయుక్తమని పాల్గొన్న వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూతన సర్పంచులు గ్రామ అభివృద్ధి సమగ్ర దృష్టితో ముందుకు సాగాలని అధికారులు సూచించారు. శిక్షణలో నల్లూరు సర్పంచ్ గంగాధర్, కొత్తపల్లి సర్పంచ్ గంగాధర్, నాగంపేట్ సర్పంచ్ గంగాధర్, వేంపల్లి సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు నిర్వహణ : సిఐ రాజేష్




**చట్టం సిద్దిపేట (దుబ్బాక) :** జిల్లా భౌగోళిక పరిస్థితులను అర్థం చేసుకోవడంతో పాటు ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకే రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్ (కవాతు) నిర్వహించినట్లు దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.రాజేష్ తెలిపారు. బుధవారం దుబ్బాక పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత పరమైన, శాంతి భద్రతల సమస్యలు వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను అదుపు చేయడంలో స్థానిక పోలీసులకు రాపిడ్ యాక్షన్ బలగాలు సహకరిస్తాయన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి గురించిన సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ నరసింహ, దుబ్బాక ఎస్సై కీర్తి రాజు, ఆర్ఎఎఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ ప్లేయర్లకి టీ షర్టు పంపిణీ



**చట్టం కోటగిరి / పోతంగల్ :** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని కబడ్డీ ప్లేయర్ల కి గంధపు హన్మాండ్లు పోతంగల్ గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య, హన్మాండ్లు (బజరంగ్) చేతుల మీదుగా కబడ్డీ క్రీడాకారులకి టీ షర్ట్ లని బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కబడ్డీ క్రీడాకారులు బాగా ఆడి మన పోతంగల్ మండలానికి మంచి పేరుని తేవాలని మీకు ఇదేవిధంగా ఎప్పుడూ మేము సహాయ సహకారం చేస్తూ ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దత్తు, పవన్ కళ్యాణ్, సాయిబాబా, సుభాష్, భాస్కర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం కొల్చారం :** మెదక్ జిల్లా కొల్చారం మండలం లోఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం పరీక్షల తొలి రోజున కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం మెడికల్ కిట్ తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లు పరిశీలన

**కందకుర్తి పుష్కర్ ఘాట్లను సందర్శించిన ఉన్నతాధికారులు**



**చట్టం, బోధన్ / రెంజల్ :** 23.07.2026 నుండి 03.08.2026 వరకు నిర్వహించబడనున్న గోదావరి పుష్కరాలను సాఫల్యంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో గౌరవనీయులైన జిల్లా కలెక్టర్, నిజామాబాద్, సబ్‌కలెక్టర్ బోధన్, అలాగే ఏసీపీ బోధన్ కలిసి రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో ఉన్న పుష్కర్ ఘాట్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ఘాట్ల వద్ద భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించేందుకు చేపట్టాల్సిన భద్రతా చర్యలు, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, పార్కింగ్, వైద్య శిబిరాలు తదితర ప్రాథమిక వసతులపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కర్ ఘాట్ల వద్ద రక్షణ చర్యల కోసం పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల ఏర్పాటు, లైటింగ్ సదుపాయాలు, తాత్కాలిక షెడ్లు వంటి అంశాలను సమీక్షించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. గోదావరి పుష్కరాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు.

# వేములవాడ రూరల్ మండలంలో "మోడీ గిఫ్ట్" సైకిల్ పంపిణీ కార్యక్రమం



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి ZPHS పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు "మోడీ గిఫ్ట్" పేరుతో సైకిల్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో, బండి సంజయ్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అందజేస్తున్న ఈ సైకిళ్లు విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడతాయని నాయకులు తెలిపారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బండి సంజయ్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడం అభినందనీయమని గుర్తుచేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో నూకలమర్రి గ్రామ సర్పంచ్ జుట్టు నరేష్, వార్డ్ మెంబర్లు కొమ్ము రణధీర్, మాజీ ఎంపీపీ బండ మల్లేశం, ఎదురు గట్ల సర్పంచ్ కటారి సంధ్య, తిరుపతి, నమిలిగొండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి పరిసరాములు, తోట శేఖర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ ఉప్పుల గౌతమ్, బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్, జంగం నరేష్, జంగం వంశీ, సామోజి గౌతమ్, కొత్తపెల్లి గంగాధర్, ముదారపు మహేందర్, శ్రీరామోజీ శివ, స్వామినేని అరవింద్, కొత్తపెల్లి చారి, నాగుల ప్రమోద్, కొత్త విక్రమ్, ఉప్పుల రఘు, పాలకుర్తి వెంకటేష్, గోపు ప్రవీణ్, రమేష్, కిషన్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ, వారి విద్యా ప్రయాణానికి మరింత ప్రేరణగా నిలిచింది.

# పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి



**వేములవాడ రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో ఓపెన్ జిమ్, రూ.26 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం, రూ.10 లక్షలతో మహిళా సమైక్య భవనం, నమిలిగుండు పల్లి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వట్టెంల గ్రామానికి ఇప్పటివరకు వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.2 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వట్టెంల-చెక్కపల్లి రోడ్డును సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపుల సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. వట్టెంల జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మహిళలు సాధికారత సాధించే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. గతంలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందించి బలపరిచిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే గత ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత



చట్టం కోటగిరి/పోతంగల్ : నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని పోతంగల్ చెక్ పోస్ట్ వద్ద రెండు నెలల క్రితం సెల్‌ఫోన్ పోయిందని అంకమ్మ రావు కోటగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్ ను గుర్తించారు. ఎస్ఐ సునీల్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం బాధితునికి సెల్‌ఫోన్ అందజేశారు.

# డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధునిక పద్ధతులపై అవగాహన




**చట్టం కోటగిరి / పోతంగల్ :** నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని సుద్దాలం గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి పొడి విధానం ద్వారా యాజమాన్యం నేరుగా వరి విత్తే పద్ధతి, భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగం వంటి ఆధునిక సాగు విధానాలపై రైతులకు వివరించారు. నూతన సాగు పద్ధతులను అనుసరించడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా కూలీలను వ్యాయం సుమారు 8000 వరకు ఆదా అవుతుందని సాగు సమయం కూడా గణనీయంగా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు ఏరియా మేనేజర్ అరుణ్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ప్రశాంత్, లక్ష్మణ్ సామాజిక సేవ కార్యకర్త తోట శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ జగన్నాథ్ రావు, గ్రామ రైతులు సురేష్, గోవిందరావు, అనిల్, శివ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.


# కొవ్వొత్తులతో నిరసన



**చట్టం నవీపేట్ :** నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా జరిగిన అసాంఘిక హింసాత్మక చర్యలను ఖండిస్తూ కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి గౌతం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మహంతం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక దంపతులు గణేష్, మౌనికలపై జరిగిన దాడిని మరియు వారి పసిపాప మరణానికి దారి తీసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్

**విద్యుత్ శాఖ 1104 యూనియన్ ఎన్నికలు ఘనంగా నిర్వహణ**



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్, విద్యుత్ శాఖ 1104 యూనియన్ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగి, ఉద్యోగుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో వేములవాడ అర్బన్ మండలం డైరెక్టర్‌గా అవునూరి చిన్న నర్సయ్య లైన్ మెన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ సభ్యుల పూర్తి మద్దతుతో ఈ ఎంపిక జరగడం విశేషం. ఎన్నికల అనంతరం మాట్లాడిన చిన్న నర్సయ్య, విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, పదోన్నతులు, సేవా నియమాలు వంటి అంశాలపై యాజమాన్యంతో చర్చలు జరిపి సమర్థవంతమైన పరిష్కారాలు సాధిస్తానని స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. యూనియన్‌ను మరింత బలోపేతం చేసి, విద్యుత్ శాఖలో కార్మికుల ఐక్యతను పెంపొందించే దిశగా కృషి చేస్తానన్నారు. ఎన్నికల ఫలితాలపై సహచర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# బస్వాపూర్ శివాలయాన్ని దర్శించుకున్న మాధవానంద సరస్వతి స్వామి



**చట్టం వెల్దుర్తి :** శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం బస్వాపూర్ క్షేత్రాన్ని బుధవారం రంగంపేట్ పీఠాధిపతి మాధవనంద సరస్వతి స్వామి దర్శించుకుని. స్వయంభు వెలిసిన శివలింగానికి జలాభిషేకం (నీరు) పాలాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వపత్రాల (మారేడు దళాలు) సమర్పణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఫణి బస్వప్పతో పాటు కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, వెన్నవరం మోహన్ రెడ్డి, తలారి మల్లేష్ ముదిరాజ్, జగ్గా అశోక్, వెన్నవరం మహిపాల్ రెడ్డి, రమేష్ గౌడ్, గడ్డమీది రాములు, చాకలి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్ పీఠంపై సీనియర్ నేత జుజ్జూరి దుర్గారావు వైపే అధిష్టానం మొగ్గు



- **మార్కెట్ కమిటీ తరహాలోనే 'నామినేటెడ్' పద్ధతిలో నియామకం!**
- **40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం.. పార్టీ విధేయతకు దక్కనున్న గుర్తింపు.**
- **ఎమ్మెల్యే ఆదినారాయణ ఆశీస్సులు, క్షేత్రస్థాయి సమీకరణాలు దుర్గారావుకే ప్లస్!**

చట్టం అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి నారాయణపురం సొసైటీ చైర్మన్ ఎంపికపైనే నెలకొంది. గతంలో ఉన్న ఎన్నికల విధానానికి స్వస్తి పలికి, మార్కెట్ కమిటీ తరహాలోనే ఈ పదవిని కూడా నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, ఈ కీలక పదవికి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జుజ్జూరి దుర్గారావు పేరు దాదాపు ఖరారైనట్లు విశ్వసనీయ **వర్గాల సమాచారం.**

**నాలుగు దశాబ్దాల విధేయత.. క్లిష్ట సమయంలోనూ పార్టీ వెన్నంటే!**

జుజ్జూరి దుర్గారావు పేరు తెరపైకి రావడానికి ప్రధాన కారణం పార్టీ పట్ల ఆయనకున్న అచంచలమైన విధేయత. గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా క్షేత్రస్థాయిలో కేడర్‌ను కాపాడుకుంటూ వచ్చారు. గ్రూపు రాజకీయాలకు తావులేకుండా అందరినీ కలుపుకుని పోయే తత్వం ఆయనకు సొంతం.

ముఖ్యంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో పాటు మండల స్థాయి నాయకులందరితో ఆయనకు ఉన్న సఖ్యత ప్రధాన బలంగా మారింది. "పార్టీ కోసం కష్టపడిన సీనియర్లకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి" అని పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాలు కూడా దుర్గారావు మార్గాన్ని సుగమం చేశాయి.

**సామాజిక సమతుల్యం.. అన్ని వర్గాలను కలుపుకుపోయే వ్యూహం**

ఈ నియామకం వెనుక పక్కా రాజకీయ, సామాజిక వ్యూహం కనిపిస్తోంది. ప్రస్తుతం ఆత్మ కమిటీ, అశ్వారావుపేట మున్సిపాలిటీ వంటి పదవులు ఇతర సామాజిక వర్గాలకు దక్కడంతో, నారాయణపురం సొసైటీ పగ్గాలను సీనియర్ బీసీ నేత అయిన జుజ్జూరి దుర్గారావుకు అప్పగించడం ద్వారా సమతుల్యం పాటించాలని ఎమ్మెల్యే భావిస్తున్నారు. బలమైన సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతను రంగంలోకి దించడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని అధిష్టానం యోచిస్తోంది.

**రైతు సమస్యలపై పట్టు.. ప్రతిపక్షానికి 'చెక్'!**

కేవలం రాజకీయ నేతగానే కాకుండా, వ్యవసాయ రంగంపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా దుర్గారావుకు మంచి పేరు ఉంది. సామాన్య రైతులకు ఎదురయ్యే ఇబ్బందులు, విత్తనాలు, ఎరువుల పంపిణీలో లోతుపాతులపై ఆయనకు సంపూర్ణ అవగాహన ఉంది. సొసైటీ చైర్మన్‌గా రైతులకు చేరువయ్యే వ్యక్తి ఉంటేనే పార్టీ ప్రతిష్ఠ పెరుగుతుందని మండల నాయకత్వం నమ్ముతోంది. ఎమ్మెల్యే ఆదినారాయణకు అత్యంత సన్నిహితుడిగా, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన నేతగా జుజ్జూరి దుర్గారావుకు ఈ పదవి దక్కడం దాదాపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆటో వాలకు... హరీష్ అన్న ఆత్మీయ భరోసా

- **ఆటో కార్మికుల కుటుంబాలకి 4లక్షలు ఇన్సూరెన్స్ చెక్ అందజేత**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట అభివృద్ధి కి బ్రాండ్ అంబాసిడర్లు ఆటో కార్మికులని హరీష్ రావు సిద్దిపేట ఆటో డ్రైవర్స్ కి పేరిచ్చారు. రెక్కాడితో కానీ డొక్కాడని పరిస్థితి ఆటో కార్మికులది అని. అలాంటి ఆటో కార్మికుల శ్రేయస్సు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట లో 'ఆటో వాల కు హరీష్ అన్న ఆత్మీయ భరోసా ' గా ఆటో కో ఆపరేట్ సోసైటీ ని ఏర్పాటు చేశారు. ఈ సోసైటీ కి గౌరవ అధ్యక్షునిగ పార్టీ సీనియర్ నాయకుడు పాల సాయిరాం ని అధ్యక్షునిగ నియమించి కార్మికుల బాగోగులు బాసటగా నిలుస్తున్నారు హరీష్ రావు. ఆర్థిక స్థోమత లేక అప్పులు తెచ్చుకొని మళ్ళీ కట్టలేని పరిస్థితి ఆటో ను కుదవేట్టి ఆర్థిక సతమతం అవుతున్న కార్మికులకు అండగ ఉండాలని హరీష్ రావు తన స్వంత ఇంటి స్థలాన్ని బ్యాంక్ లో పెట్టి తాకట్టు పెట్టి కార్మికులకు ఇన్సూరెన్స్ చేపించారు, అదే విదంగా వారికీ ఆర్థికంగా అవసరం ఉన్నప్పుడు డబ్బులు తీసుకొనే వెసులుబాటు ను కలిపించి కార్మికుల కుటుంబాలకు చేయూత నిస్తున్నారు. అదేవిదంగా ప్రమాదవషాత్తు ఆటో కార్మికుడు మరణిస్తే 4లక్షలు, సహజంగా మరణిస్తే ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చేశారు.. ఇలా ఈ సోసైటీ ఏర్పాటు అయినప్పటి నుండి 18 మంది కుటుంబాలకు 2లక్షల చొప్పున 36లక్షలు చెక్కులను అందజేశారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన ఆటో కార్మికులు కుటుంబానికి పెద్దన్న గా హరీష్ అన్న అండగ ఉంటు ఆర్థిక ప్రయోజనం కలిపించి అండగ నిలుస్తున్నారు. సిద్ది పేట ఆటో కో ఆపరేట్ సోసైటీ రాష్ట్రం లోనే ఆదర్శం గా నిలుస్తుంది. రెండు కుటుంబాలకు రూ. 4లక్షల చెక్ లను అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఇటీవల మృతి చెందిన ఆటో కార్మికుల కుటుంబాలకు మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయం లో చెక్ లను అందజేశారు. సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సడిమేల రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అదేవిదంగా నారాయణ రావు పెట మండలం కోదండ రావు పల్లి గ్రామానికి చెందిన గ్యాదపాక రమేష్ మృతి చెందగా రెండు కుటుంబాలకి 2లక్షల చొప్పున మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆటో క్రిడిట్ కో ఆపరేట్ సోసైటీ ద్వారా 4లక్షల చెక్ ను అందజేశారు.. దైర్యం గా ఉండాలని పిల్లల చదువు బాగోగులు నేను చూస్కుంటానని భరోసానిచ్చారు.

# గోదావరిఖని వన్‌టౌన్ సీఐపై హైకోర్టులో రిట్

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల చట్టపరమైన పోరాటం**



**చట్టం రామగుండం :** గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గోదావరిఖని వన్‌టౌన్ సీఐపై హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. సీఐ దురుసుగా ప్రవర్తించినట్టు ఆరోపిస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఐజీ, డీజీపీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా, ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఐజీ హామీ ఇచ్చినట్టు న్యాయవాదులు వెల్లడించారు. గత నెల 11వ తేదీ నుంచి గోదావరిఖని వన్‌టౌన్ సీఐ మరియు న్యాయవాదుల సంఘం మధ్య వివాదం కొనసాగుతోంది. సీఐ ప్రవర్తనపై నిరసనలు, ధర్నాలు చేపట్టిన న్యాయవాదులు చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని ప్రకటించారు. ఈ వివాదంపై ఏసీపీ ఆధ్వర్యంలో చర్చలు జరిగినప్పటికీ ఫలితం లేకపోయింది. పరిస్థితి క్రమంగా ఉద్రిక్తతకు దారి తీసి, చివరకు ఫిబ్రవరి 25న హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసే స్థితికి చేరింది. అలాగే డీజీపీ, డీఐజీకి కూడా ఫిర్యాదులు చేయడంతో అధికారులు స్పందించినట్టు సమాచారం. ఈ వ్యవహారంపై తదుపరి పరిణామాలు ఏమిటన్న ఆసక్తి స్థానికుల్లో నెలకొంది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, మాజీ అధ్యక్షురాలు చెందాల శైలజ, మార్కాపూరి తిలక్, కార్యవర్గ సభ్యుడు రాగం శ్రీధర్, బార్ సభ్యుడు ఎంచర్ల మహేష్ పాల్గొన్నారు.

# మీ డ్రైనేజీ కుండీకి పైపులు అమర్చాలంటే లంచం

- **300 రూపాయలు లంచం ఇస్తేనే పనిచేస్తాం**
- **కార్పొరేషన్ సివిల్ కాంట్రాక్టర్ల లంచాల జోరు**
- **మీరు ఎవరికి చెప్పకున్నా ఏమి కాదు**

**-నగరపాలక మండల కి కొత్త సవాల్ కానుందా**



**చట్టం రామగుండం :** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 29 డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ లోఅండర్ డ్రైనేజీ పనులు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సివిల్ కాంట్రాక్టర్లుచేస్తున్నారు. డ్రైనేజీ కుండికి పైపులు పెట్టానికి ఇంటింటికి 300 రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు కాంట్రాక్టర్ వర్కర్ లు శ్రీను, శివ, పవన్, నరేష్, సూపర్వైజర్లు డబ్బులు ఇస్తేనే డ్రైనేజ్ కుండీకి పైపులు అమరుస్తాం అంటూ బహటంగా డిమాండ్ చేస్తున్నారు. ఎవడికి చెప్పుకుంటారో చెప్పుకో అని స్థానిక కాలనీ ప్రజలను బెదిరిస్తున్నారు. వీరు బెదిరిస్తున్న తీరు స్థానికుల్లో కలకలం రేపుతుంది ఇంత బాహాటంగా అడుగుతున్నారు అంటే మీరు వెనక ఎవరు ఉన్నారు అంటూ ప్రశ్నించుకుంటున్నారు.

# పసుపు బోర్డుకు కేంద్రం మొండిచేయి

- **కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నిధులను కేటాయించకపోవడం శోచనీయం**
- **బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దోండి రమణ**



**చట్టం ఆర్మూర్:** తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో పసుపు బోర్డుకు నిధుల కేటాయింపులు జరుపకపోవడం శోచనీయమనీ బీసీ సెల్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు దోండి రమణ ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ కేంద్ర బడ్జెట్లో పసుపు బోర్డుకు నిధుల కేటాయింపు పై ఏమాత్రం స్పష్టత లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి అధికంగా పన్ను చెల్లిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో పూర్తిగా మొండి చెయ్యి చూపిందన్నారు. పసుపు బోర్డు ప్రారంభోత్సవం సందర్భంగా రూ.10 వేల కోట్ల ఎగుమతులకు అవకాశాలు కల్పిస్తామని స్వయంగా కేంద్ర మంత్రి వెల్లడించినప్పటికీ, ఆ దిశగా చర్యలు శూన్యమన్నారు.ఈ ఏడాదిలో కేంద్ర బడ్జెట్లో పసుపు బోర్డుకు నిధులను కేటాయించకపోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ లలోనే పొదుపు చేయండి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట హెడ్ పోస్ట్ ఆఫీస్ లో పోస్టల్ ఏజెంట్ల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పోస్ట్ మాస్టర్ కుంభం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజలు అధిక వడ్డీలకు అశపడి ప్రైవేట్ చిట్టీలు వేసి ఫైనాన్స్ లలో కోఅపరేటివ్ సొసైటీలలో పొదుపు చేసి మోసపోవద్దని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లలో పొదుపు చేసి అధిక వడ్డీలతో మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేయండిని ప్రజలను కోరారు సిద్దిపేట ఏజెంట్ల సంఘం అధ్యక్షులు పులగుర్ల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ముదిగొండ శ్రీనివాసుస్ లు మాట్లాడుతూ వృద్ధులకు ప్రతినెల వడ్డీ తీసుకునేది సీనియర్ సిటిజన్స్ కు 3 నెలలకు ఒకసారి వడ్డీ తీసుకునే స్కీములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోస్ట్ ఆఫీస్ లో కిసాన్ వికాస్ పత్రము, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్స్, రికరింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి యోజన, పి పి ఎఫ్ టైం డిపాజిట్స్ స్కీం లలో పొదుపు చేస్తే అధిక వడ్డీ పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్స్ రంగారెడ్డి, రఘు, కనకయ్య, శ్రీనివాస్, మురళి, కస్టమర్స్ మహేందర్ రెడ్డి, లత తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో బీరప్ప స్వాముల పల్లకి ఊరేగింపు



**చట్టం, బాసర :** బాసర మండల కేంద్రంలో బుధవారం బీరప్ప స్వాముల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ బీరప్ప సహిత అక్క, మహంకాళి కామరాతి దేవి, బోయిడి భోగన్న బయన్నల శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. దేవి నూతన విగ్రహ ప్రతిష్టన చేసేందుకు పల్లకిలో పెద్ద ఎత్తున శోభాయాత్ర కొనసాగింది. ప్రధాన వీధుల గుండా మహిళలు మంగళ హారతులతో స్వాముల ఊరేగింపు జరిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి ఊరేగింపులో బీరప్ప డోల్ల ప్రదర్శన పలువురిని ఎంతగానో అలరించింది. శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి, అక్క మహంకాళి దేవి దేవాలయంలో బుధవారం నుండి నుండి మూడు రోజులపాటు ప్రత్యేక పూజ కార్యక్రమం ఉంటుందని కురుమే సంఘం ప్రతినిధి బాబు అన్నారు. ఇట్టి విశేష పూజ కార్యక్రమాలలో భక్తులకు అమ్మవారి ప్రసాదం అన్నదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాలతో పాటు వీడిసి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నూకం లింగారావు, సభ్యులు కురుమ సంఘ సభ్యులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరం ఏర్పాటు




**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలం బద్గుణ గ్రామంలో బుధవారం రోజు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరన్ని సర్పంచ్ చెలిమేలా స్వప్న సుధన్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివ, సుధన్, పద్మాకర్, సత్యాగంగు. డాక్టర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**చట్టం, సారంగాపూర్ :** సారంగాపూర్ మండలం జాం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శంకుస్థాపన చేశారు. ఇందులో రూ. 30 లక్షలతో మూడు (మహిళ సంఘ భవనాలతో పాటు వివో ఏ) భవన నిర్మాణాలకు మరియు రూ. 30 లక్షలతో మహిళ సెం శాఖ భవనంతో పాటు వివో ఏ వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి & రూ. 10 లక్షలతో హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి, రూ. 3 లక్షలతో రజక సంఘ నిర్మాణానికి, రూ 5 లక్షలతో వంజరి సంఘం షెడ్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి , శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరిపె రవళి విలాస్, మండల ఉపాధ్యక్షులు వెలిశాలి తిరుమల చారి, మండల బీజేపీ నాయకులు చెన్న రాజేశ్వర్, సాహెబ్ రావ్, ఆడెపు మహేందర్, అల్లాడి నర్సయ్య, మహేందర్, రాము, రాజలింగం, ప్రశాంత్, రాజేందర్, నరేష్, గంగాధర్, రమణ, ముత్యం తో పాటు పలు గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లకన్ను మృతి పట్ల సతీష్ రెడ్డి సంతాపం



**చట్టం భూపాల్ పల్లి ప్రతినిధి :** తమిళనాడు గాంధీ, కమ్యూనిస్టు యోధుడు 101, నల్లకన్ను మృతి పట్ల తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు తమిళనాడు గాంధీగా పేరుపొందిన కామ్రేడ్ నల్ల కన్ను మృతి తీరని లోటు అని తెలిపారు. కామ్రేడ్ నల్లకన్ను తమ జీవితాంతం పేద ప్రజల కోసం, బడుగు జీవుల కోసం అనేక ఉద్యమాలు చేశారని, తమిళనాడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా, తమ జీవితాన్ని అంకితం చేశారని వారు అన్నారు. కామ్రేడ్ నల్ల కన్ను జీవితం, వారి నిరాడంబరత్వం నేటి కమ్యూనిస్టులకు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం అని వారు పేర్కొన్నారు.

# కుల వివక్ష రాజ్యమేలడం సిగ్గుచేటు : డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్

- **మాణిక్యారం ఘటనపై సమతా సైనిక దళ్ ఆగ్రహం**
- **బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి**




**చట్టం రామగుండం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం మాణిక్యారం గ్రామంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు పై జరిగిన కుల వివక్ష, సామాజిక బహిష్కరణ ఉదంతాన్ని సమతా సైనిక దళ్ (SSD) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో, అదీ ఉన్నత పదవులు నిర్వహించిన ఒక దళిత నాయకుడికే రక్షణ లేకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**అగ్రవర్ణ అహంకారం నశించాలి:**
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామాలయ నిర్మాణం పేరుతో ఎస్సీ, ఎస్టీ వర్గాలను దూరం పెట్టడం, వారిని అవమానించడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. జనగం కోటేశ్వరరావు వంటి సీనియర్ నాయకుడిని సామాజికంగా వెలివేయాలని నిర్ణయించడం అగ్రవర్ణ అహంకారానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. "జిల్లా స్థాయి నాయకుడి పరిస్థితే ఇలా ఉంటే, ఇక సామాన్య దళితుల పరిస్థితి ఏమిటి?" అని ఆయన ప్రశ్నించారు.

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలి:**
గ్రామంలో కుల పిచ్చిని ప్రోత్సహిస్తూ, వర్గాల మధ్య చిచ్చు పెడుతున్న వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులెవరైనా సరే వదిలిపెట్టకూడదని, అణగారిన వర్గాలకు అండగా సమతా సైనిక దళ్ పోరాడుతుందని స్పష్టం చేశారు.

**ప్రజాస్వామిక వాదులు స్పందించాలి:**
దశాబ్దాలుగా కలిసిమెలిసి ఉంటున్న గ్రామంలో ఇలాంటి విద్వేష పూరిత చర్యలకు పాల్పడటం బాధాకరమని, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ఈ ఘటనను ముక్త కంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితుడు కోటేశ్వరరావుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, న్యాయం జరిగే వరకు విశ్రమించేది లేదని డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ హెచ్చరించారు.

# కుమ్మెర జాతర ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్



**చట్టం న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర జాతరలో జరిగిన చిన్నారి హత్య ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. కుల దురహంకారంతో రెండు నెలల చిన్నారిని పాశవికంగా హత్య చేసిన అగ్ర వర్ణ పెద్దలను వెంటనే అరెస్టు చేసి ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టంతో పాటు హత్య కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ ఘటనను ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో ప్లేకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బి. నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఏజే రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సొంత జిల్లాకు సమీపంలోనే ఇంత దారుణ ఘటన చోటుచేసుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. రాష్ట్ర డిజిపి కూడా ఇప్పటివరకు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. దళిత మహిళ దేవుని దర్శనానికి వెళ్తుండగా దాడి చేయడమే కాకుండా రెండు నెలల చిన్నారిని హత్య చేయడం అమానుషమని తెలిపారు. చిన్నారి తండ్రిని గదిలో బంధించి దాడి చేసిన ఘటనపై కూడా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో నాగర్ కర్నూల్ డీఎస్పీ పాత్రపై అనుమానాలు ఉన్నాయని, అతనిపై కూడా విచారణ చేపట్టి అవసరమైతే నిందితుల జాబితాలో చేర్చాలని కోరారు. దేశవ్యాప్తంగా ఈ ఘటనపై చర్చ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారేల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, కొలగాని రమేష్, కొరడా శ్రీనివాస్, ఎస్. అజయ్ కుమార్, సండ్ర భూపేంద్ర, శాఖ కార్యదర్శులు గోవర్ధన్, ఝాన్సీ, ఎర్రంశెట్టి పూర్ణిమ, కొరసా రవి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో జాతీయ సెమినార్





**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సెమినార్ నిర్వహణకు ముస్తాబవుతోంది. రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ సెమినార్ కోసం కళాశాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు.

*** 60ఏళ్ల సుదీర్ఘ చరిత్ర...**
60 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగి, న్యాక్ 'ఏ' గ్రేడ్ సాధించిన ఈ కళాశాల ఇప్పుడు జాతీయ స్థాయి అతిథులకు స్వాగతం పలికేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్ కుమార్ వివరాలు వెల్లడించారు. సెమినార్ ఏర్పాట్లలో భాగంగా కళాశాల ప్రవేశ ద్వారం వద్ద రోడ్డుకు ఇరువైపులా మట్టితో చదును చేసి సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేసి చేసినట్లు తెలిపారు. అత్యాధునిక డిజిటల్ సెమినార్ హాల్‌ను సిద్ధం చేశామని, ఈ సెమినార్‌కు దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి ప్రముఖ ఆచార్యులు, విశ్లేషకులు రానున్నారని తెలిపారు.

*** ఉన్నత విద్యామండలి ఛైర్మన్...**
తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి, కళాశాల విద్యా కమిషనర్ దేవసేన, ప్రస్తుత రేరా ఛైర్మన్, పూర్వ కామారెడ్డి కలెక్టర్ డాక్టర్ సత్య నారాయణ తదితరులు హాజరుకానున్నట్లు వివరించారు. నూతన విద్యా విధానంలో మార్పులు, దేశాభివృద్ధిలో ఉన్నత విద్య ప్రాధాన్యతపై ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను ఈ సెమినార్లో సమర్పించనున్నారని పేర్కొన్నారు. ఈ జాతీయ సెమినార్ నిర్వహణ ద్వారా కళాశాల ర్యాంకింగ్‌ను, నాణ్యతా ప్రమాణాలను మరింత మెరుగుపర్చుకునే అవకాశం ఉందన్నారు. ప్రతిష్టాత్మకమైన మా కళాశాలలో ఈ సెమినార్ నిర్వహించడం వల్ల విద్యాపరంగా కళాశాల కీర్తి మరింత పెరుగుతుందని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య తెలిపారు.

# సీట్ బెల్ట్ తో మీ ప్రాణాలకి రక్షణ

- **సురక్షిత ప్రయాణం.... ప్రజల భద్రతే మా పోలీస్ ప్రాధాన్యం**
- **గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి**



**చట్టం రామగుండం :** రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "Arrive Alive" రెండో విడత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ప్రత్యేక సీట్‌బెల్ట్ తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఈ రమేష్, సిబ్బంది తో కలిసి గాంధీ చౌరస్తా, కార్ టాక్సీ అడ్డా ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీట్‌బెల్ట్ లేకుండా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను గుర్తించి, వారికి చట్టపరమైన చర్యలతో పాటు అవగాహన కల్పించారు.సీట్ బెల్ట్ ధరించడం పోలీసుల కోసం కాదు, మీ స్వీయ భద్రత కోసం. రోడ్డు ప్రమాదాలలో సీట్‌బెల్ట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ ప్రాణనష్టం జరుగుతోంది. ప్రతి ఫోర్‌వీలర్ డ్రైవర్ డ్రైవింగ్ సమయంలో తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలి. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సీఐ సూచించారు.


# డాక్టర్ ప్రిన్సెస్ హాస్పిటల్ వద్ద పొంగిపొర్లిన డ్రైనేజీ

**పట్టించుకోని అధికారులు, ఆగ్రహంలో కాలనీవాసులు**



**చట్టం శంషాబాద్:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జోన్ పరిధిలోని హుడా కాలనీ రోడ్, మున్సిపల్ వార్డు నంబర్ 24లో గత పదిహేను రోజులుగా డ్రైనేజీ పొంగి పొర్లుతూ మురుగునీరు రోడ్డుపై నిల్వ ఉండడం స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. డాక్టర్ ప్రిన్సెస్ హాస్పిటల్ సమీపంలోనే ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల ప్రకారం, డ్రైనేజీ పైపులు నిండిపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి వచ్చి చేరుతోంది. ఫలితంగా రహదారి మొత్తం మురికినీటితో నిండిపోయి, దుర్వాసన వెదజల్లుతోంది. కాలనీలో సంచరించే పందులు, దోమలు, ఈగలు పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానిక నాయకుడు గణేష్ గౌడ్ మాట్లాడుతూ, సమస్యపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు ఈ మార్గంలో ప్రయాణించడం కష్టసాధ్యమైందని, వర్షాలు పడితే పరిస్థితి మరింత విషమించవచ్చని వారు పేర్కొన్నారు. తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ గౌడ్, ఈ భాయ్, యేసు, కృష్ణమూర్తి, శివరాజ్, జాంగిర్, మహదేవ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# చీకటిలో ఉన్న వీధుల్లో వెలుతురు నింపుతున్న కౌన్సిలర్ దగ్గుమల్లి మౌనిక నరేంద్ర



**చట్టం అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలోని 2వ వార్డు కౌన్సిలర్ దగ్గుమల్లి మౌనిక నరేంద్ర ఆధ్వర్యంలో నూతనంగా తన అనుచరుడు ముళ్ళగిరి శివ ఎల్ఈడీ వీధిలైట్లను ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా వార్డులోని వీధుల్లో లైట్లు వెలగక చీకటిగా ఉండటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన కౌన్సిలర్ తక్షణమే స్పందించి ఈ పనులను పూర్తి చేయించారు. స్థానిక దొంతికుంట బజార్ వీధుల్లో కొత్త బల్బులను అమర్చడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యతని, రాబోయే రోజుల్లో 2వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా కౌన్సిలర్ దగ్గుమల్లి మౌనిక నరేంద్ర పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# టీపీయుఎస్ కృషితో మెదక్ జిల్లాలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాటు

**హర్ష వ్యక్తం చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి తెలిపారు**

**చట్టం మెదక్ ప్రతినిధి :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంగం అలుపెరుగని పోరాటంతో, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, ఎంపీ రఘునందన్ రావు కృషి తో మెదక్ జిల్లాలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం మెదక్ లో ఏర్పాటు చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా, జిల్లాలు మారిన మూల్యాంకన కేంద్రం సంగారెడ్డి జిల్లాలో ఉన్నందున ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు. ఎన్నో ప్రయత్నాల అనంతరం మూల్యకన కేంద్రం ఏర్పాటు జరిగింది. తపస్ జిల్లా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రంగారెడ్డి హర్షం ప్రకటించారు. జిల్లా కార్య వర్గం ఎల్లం, జాల సిద్ధు, జిల్లా మహిళా కన్వినర్ స్వప్న శ్రీ, మండల కార్యవర్గం భద్రయ్య, ఝాన్సీ, ధర్మపురి, నాగరాజు శర్మ అభినందనలు తెలిపారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తులు బహుకరణ : పిడి గుండెల్లి రాజయ్య



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28, మార్చ్ 1, 2 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్ క్రీడా పోటీలలో పాల్గొను భూపాలపల్లి జిల్లా షూటింగ్ బాల్ క్రీడాకారులకు, రంగాపురం గ్రామ నివాసి, మొగుళ్ళపల్లి మండల నీటిపారుదల శాఖలో లస్కర్ గా పనిచేయుచున్న, మ్యాదరి భూమయ్య, వారి కుమారుడు అకాల మరణం పొందనందున, వారి జ్ఞాపకార్థం క్రీడాకారులకు దాదాపు 6000 విలువైన క్రీడా దుస్తులు బహుకరించారు, అందుకు పాఠశాల, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భాగ్యశ్రీ, పిడి రాజయ్య మరియు ఉపాధ్యాయ బృందం భూమయ్యకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు టి వెంకన్న, ఎం రాజు, పి.లలిత శ్రీ, కల, అటెండర్ మజా, సీనియర్ క్రీడాకారులు ఎండి రజాక్, విజయ్ , క్రీడాకారులు పాల్గొన్నారు

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటన పై దోషులను కఠినంగా శిక్షించాలి



**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలోని ఐలమ్మ గద్దె వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, రజక సంఘాల ఆధ్వర్యంలో కుమ్మెర గ్రామంలో జరిగిన దారుణ ఘటనపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. చాకలి వర్గానికి చెందిన రెండు నెలల పసిబిడ్డను హత్య చేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్లకార్డులతో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం భైంసా డివిజన్ అధ్యక్షుడు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో దేవుడి దర్శనానికి వెళ్తున్న కీర్తన కుటుంబంపై అగ్రకుల పెత్తందార్లు దాడి చేసి రెండు నెలల పసిపాపను హత్య చేయడం అత్యంత అమానుషమని ఖండించారు. ఘటనలో ప్రమేయం ఉన్న వారందరినీ వెంటనే అరెస్ట్ చేసి హత్యా నేరం కేసు నమోదు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. గ్రామ సర్పంచ్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని, కేసును వేగంగా విచారణ చేసి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు ప్రభుత్వ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గంగప్రసాద్, భైంసా పట్టణ రజక సంఘం నాయకులు సుంకేట శ్రీనివాస్, సాయినాథ్, ఎస్సీ సంఘం నాయకులు యశ్వంత్ బాన్సోడే, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం దేగం గ్రామ ప్రభుత్వ పాఠశాలకు బుధవారం రోజు ఆర్వో వాటర్ ప్లాంట్ ను అందజేసిన ఉజ్వల వ్యవస్థాపకులు మిన్నీ శ్రీకాంత్. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలూరు ఎంఈఓ ఎం నరేందర్, హాజరై వాటర్ ప్లాంట్ ను స్విచ్ వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉజ్వల ట్రస్ట్ వ్యవస్థ ద్వారా ఇలా ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను గమనించి ప్రభుత్వమే కాకుండా ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ఎంతో శుభ పరిణామమని, ఇలా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను అందజేసిన ఉజ్వల ట్రస్టు ను అభినందిస్తూ ఇలాంటి మరెన్నో సేవలు తమ యొక్క ట్రస్టు ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజల బాగుకోసం చేయాలని అన్నారు. అనంతరం ఉజ్వల వ్యవస్థాపక అధ్యక్షులు మిన్నీ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇలాంటి మంచి పనులు చేయడం ఎంతో మనస్సు తృప్తి ఇచ్చిందని ముమ్మందు మరెన్నో ఇలాంటి కార్యక్రమాలను దాతల సహకారంతో సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ లెజిస్లేటర్స్ అసెంబ్లీ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**చట్టం, జీలుగుమిల్లి :** విజయవాడలోని ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించిన ఏపీ లెజిస్లేటర్స్ అసెంబ్లీ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎమ్మెల్యేల క్రికెట్ పోటీల్లో మంత్రి రాంప్రసాద్ నాయకత్వంలోని జట్టుకు సభ్యుడిగా బాలరాజు ఆడుతూ తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రజాప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పడం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. మైదానంలో చురుకుగా పాల్గొన్న చిర్రి బాలరాజు, క్రీడలు శారీరకమానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువతకు సానుకూల సందేశం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనసభ సభ్యులు హాజరై క్రీడా ఉత్సాహాన్ని ప్రదర్శించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది.

# దేవాంగులకు న్యాయం చేయాలి

**అద్దె పేరుతో కబ్జా**

**మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి**



**చట్టం ఆర్మూర్:** బడుగు, బలహీనులైన దేవాంగ సామాజిక వర్గం కోసం నిర్మించిన ఫంక్షన్ హాల్ అధికార పార్టీ నేతల కబ్జా కోరల్లో చిక్కుకుందని మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం రోజు నమస్తే ఆర్మూర్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో పర్యటించారు. దేవాంగ సామాజిక వర్గం నేతల పిర్యాదును పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'సీ-కన్వెన్షన్ సెంటర్' కాంగ్రెస్ కలెక్షన్ సెంటర్ గా మారిందని మండిపడ్డారు. రెండు వేల గజాల భూమిలో రూ.75లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మించామన్నారు. ప్రస్తుతం 8కోట్ల రూపాయల విలువైన ఈ 'సీ -కన్వెన్షన్ హాల్' పై నియోజకవర్గ కాంగ్రెస్ కన్ను పడిందన్నారు. ఎలాగైనా దీనిని కబ్జా చేయాలనే దురుదేశ్యంతో అద్దె కోసమని చెప్పి ఆ ఫంక్షన్ హాల్ బాధ్యతను తన అనుచరునికి ఇప్పించుకొన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టూ విల్లర్ నడుపుతున్న ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

**సిఐ వెంకటరాజగౌడ్**



**చట్టం నార్సింగి :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బుదవారం సాయంత్రం టు వీలర్ నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని రామయంపేట సిఐ వెంకట రాజగౌడ్ వాహనదారులకు అవగాహన కల్పించారు. నార్సింగి మండల కేంద్రంలో సిఐ వెంకట్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ఇంట్లో నుండి వెహికల్ తీసుకొని బయటికి వెళ్లేటప్పుడు మన జాగ్రత్తలో మనము ఉండాలని ఆయన అన్నారు. హెల్మెట్ లేకపోతే మనకు ప్రాణా నష్టం తప్పదని మన కుటుంబం ఆగం అయితుందని కుటుంబానికి మనమే పెద్దది ఎక్కువ కాబట్టి కుటుంబం నుంచి బయలుదేరే ముందు మనము హెల్మెట్ తీసుకొని రోడ్ల మీదకి వెళ్లాలని ఆయన సూచించారు ఎలిమెంట్ లేనియెడల బండిని సీల్ చేస్తాం కోర్టుకు అప్పచెప్తాం అంటూ ఆయన తెలిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఎవరైనా కంపెనీ సరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఎస్సై సృజన ఉన్నారు అదేవిధంగా మరియు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**




**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 6 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర: ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై ప్రత్యేక దాడులు

- **అక్రమ గుడుంబా తయారీ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు**

**చట్టం రామగుండం :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో నీల్వాయి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుయ్యారం గ్రామంలో అక్రమ గుడుంబా తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. నీల్వాయి పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది కలిపి సుమారు 40 మంది బలగాలు పాల్గొని ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. దాడుల సమయంలో గ్రామంలో ఏర్పాటు చేసిన 20 గుడుంబా తయారీ కేంద్రాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 5,000 లీటర్ల పులియబెట్టిన బెల్లం మిశ్రమం (గుడుంబా పానకం) ను స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ మాట్లాడుతూ, అక్రమంగా గుడుంబా తయారీ మరియు విక్రయాలు చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొనవద్దని హెచ్చరించారు. గుడుంబా తయారీలో లేదా విక్రయాల్లో ఎవరైనా పాల్గొంటే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ మద్యం నిర్మూలన దిశగా పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో చెన్నూరు ఎక్సైజ్ సీఐ హరి, మంచిర్యాల డీటీఎఫ్ సీఐ సమ్మయ్య, చెన్నూరు ఎక్సైజ్ ఎస్సై రమణ, బెల్లంపల్లి ఎక్సైజ్ ఎస్సై శారద మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రమాద ఘటనలో డ్రైవర్ కు రెండేండ్ల జైలుశిక్ష

- **₹10 వేల జరిమానా**
- **5 గురి మృతి కేసు లో ఖని కోర్ట్ తీర్పు**



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గంలో 11 ఏండ్ల క్రితం జరిగిన రోడ్ ప్రమాదం లో 5 గురి మృతి కి కారణమైన కార్ డ్రైవర్ బెల్లంపల్లి కి చెందిన చిప్ప హరీష్ కు రెండేండ్ల సాధారణ జైలు శిక్ష ,₹10 వేల జరిమానా విధిస్తూ గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం .... 12.13.2015 అప్పటి రామగుండం మండలం సోమన పల్లి శివారులో బెల్లం పల్లి కి చెందిన ఇండికా కార్ డ్రైవర్ చిప్ప హరీష్ ...అతివేగంగా, అజాగ్రత్తగా తన కార్ ను నడుపుతూ ..ఎదురుగా వస్తున్న ..ఆటో ను ఢీకొట్టాడు. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆటో నడుపుతున్న సోమనపల్లి కి చెందిన ఆటో డ్రైవర్ ఉప్పులేట్ రాజేందర్ తో పాటు ఆటో లో ప్రయాణిస్తున్న పోట్యాలకు చెందిన సి .హెచ్ .మధునమ్మ, ఉప్పులేటి భూదమ్మ, కారులో ప్రయాణిస్తున్న ఎలిగేడు మండలం శివపల్లి కి చెందిన పీఎంపీ వైద్యులు, బెల్లం పల్లి వ్యవ సాయ మార్కెట్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ అజ్మద్ పాషా లు అక్కడికక్కడే కాలిన గాయాలతో మంటలు చెలరేగి మృతి చెందారు. ఈ ఘటన ఇక్కడ గతంలో సంచలనం సృష్టించింది. కాగా ఆటో డ్రైవర్ భార్య సోమనపల్లి కి చెందిన ఉప్పులేటి సుమలత పిర్యాదు మేరకు అప్పటి రామగుండం ఎస్ ఐ,సి హెచ్ విద్యాసాగర్ కేసు నమోదు చేయగా అప్పటి రామగుండం సీఐ,ప్రస్తుత భూపాలపల్లి వెర్టికల్ డీఎస్పీ నారాయణ నాయక్ ఈ కేసు విచారణ చేయగా ప్రస్తుత సిద్దిపేటలో సీఐ గా పనిచేస్తున్న అప్పటి సీఐ ఎస్.వాసుదేవరావు కోర్ట్ లో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం అంతర్గాం ఎస్ ఐ వెంకటస్వామి నేతృత్వంలో అంతర్గాం కోర్ట్ కానిస్టేబుల్ వి.నాగరాజు 15 మంది సాక్షులను కోర్ట్ లో ప్రవేశపెట్టగా ఇంచార్జ్ ఏ పీపీ .సి హెచ్ సందీప్ ప్రాసిక్యూషన్ తరుపున తన వాదాలను వినిపించగా నిందితుడైన చూపబడుతుంది పై నేరం రుజువు కావటంతో నిందితునికి న్యాయమూర్తి శిక్షా ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు.

# నాగర్ కర్నూలు జిల్లా కుమ్మర గ్రామంలో మల్లన్న జాతరలో ఘర్షణ

**పసిపాప మృతి, నిందితుల అరెస్టు డిమాండ్**




**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా గర్భగుడి దర్శనం విషయంలో జరిగిన ఘర్షణలో పసిపాప ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ ఘటనను ఖండిస్తూ నిజామాబాద్ జిల్లా దొడ్డి కొమురయ్య నగర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.నిరసనలో పాల్గొన్న ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా దేశంలో కుల బహిష్కరణలు, హత్యలు, దాడులు, మతం పేరిట జరుగుతున్న హింసాత్మక ఘటనలు ఆగకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు సాంకేతికంగా ముందుకు సాగుతున్నప్పటికీ, మన సమాజంలో కొంతమంది కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.కులగజ్జి, అహంకారంతో పసిపాప ప్రాణం తీసిన ఎనిమిది మంది నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో మతపరమైన వ్యాఖ్యలు చేసే వారు ఇలాంటి ఘటనలపై స్పందించకపోవడం ఆందోళనకరమని అన్నారు. యువత, మేధావులు, మహిళలు సమాజంలో పెరుగుతున్న కుల వివక్షపై చైతన్యం కలిగి స్పందించాలని పిలుపునిచ్చారు.నిందితులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపకపోతే, రాబోయే రోజుల్లో 'చలో కర్నూల్' కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐద్వా కార్యదర్శి సుజాతతో పాటు నాయకులు యశోద, రజియా, సంగీత, శ్రీదేవి, పంచపూల లక్ష్మీ బాయి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా మొబైల్ బుకింగ్ యాప్‌కు విశేష స్పందన

**జిల్లా వ్యవసాయ అధికారి**

**స్వరూప రాణి వెల్లడి**



**చట్టం సిద్దిపేట, ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ ఎరువుల బుకింగ్ యాప్‌కు జిల్లాలో రైతుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ నెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ యాప్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పట్టా పాస్‌బుక్ ఉన్న రైతులు 2,83,164 యూరియా బ్యాగులు బుక్ చేసుకోగా, అందులో 2,35,798 బ్యాగుల కొనుగోలు పూర్తైనట్లు జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి తెలిపారు. పట్టా పాస్‌బుక్ లేని రైతులు 1,007 బ్యాగులు బుక్ చేసుకోగా 838 బ్యాగులు, కౌలు రైతులు 1,198 బ్యాగులు బుక్ చేసుకోగా 949 బ్యాగులు కొనుగోలు చేసినట్లు వివరించారు. మొత్తంగా జిల్లాలో 2,85,359 యూరియా బ్యాగులు బుక్ చేయబడగా, అందులో 2,37,585 బ్యాగుల కొనుగోలు పూర్తయ్యిందని ఆమె తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సులభంగా యూరియా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. యాప్ ప్రత్యేకతలు : అవసరానికి అనుగుణంగా, సమయానికి యూరియా అందించడమే లక్ష్యంగా భారతదేశంలోనే తొలి వినూత్న నమూనాగా ఈ మొబైల్ ఎరువుల బుకింగ్ యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గతంలో ఎరువుల పంపిణీలో డీలర్ కేంద్రాల వద్ద భారీ క్యూలు, నిల్వలపై అనిశ్చితి, భయంతో అధిక కొనుగోలు, బ్లాక్ మార్కెటింగ్ వంటి సమస్యలు ఎదురయ్యేవని గుర్తు చేశారు. ఈ యాప్ ద్వారా రైతులు సినిమా టికెట్ బుకింగ్ మాదిరిగా సులభంగా యూరియా బుక్ చేసుకోవచ్చని, తమ ప్రాంతంలోని స్టాక్ వివరాలను రియల్ టైమ్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ నిర్ధారణ వచ్చిన తర్వాత మాత్రమే డీలర్ వద్దకు వెళ్లే అవకాశం ఉండటంతో క్యూలైన్ల సమస్య పూర్తిగా తగ్గిందన్నారు. శాస్త్రీయ కేటాయింపు సమర్థ వినియోగం పంట, సాగు విస్తీర్ణం, పట్టా పాస్‌బుక్ వివరాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల సిఫారసుల ఆధారంగా శాస్త్రీయంగా ఎరువుల పరిమాణాన్ని నిర్ణయించి విడతల వారీగా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఎరువుల సమర్థ వినియోగం సాధ్యమవుతూ, పంటల ఆరోగ్యం మెరుగుపడుతోందన్నారు.

**రాష్ట్ర స్థాయి ఫలితాలు**

2026 ఫిబ్రవరి 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 12.73 లక్షల మంది రైతులు యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోగా, 50.48 లక్షల సంచులు బుక్ అయ్యాయని, అందులో 46.13 లక్షల సంచుల కొనుగోలు పూర్తయ్యిందని తెలిపారు. ఈ గణాంకాలు యాప్‌పై రైతుల విశ్వాసాన్ని స్పష్టంగా చూపుతున్నాయని అన్నారు. క్యూలో నిలబడే సమస్యకు పరిష్కారంగా ప్రారంభమైన ఈ యూరియా మొబైల్ బుకింగ్ యాప్ ప్రస్తుతం రైతు సౌలభ్యం, పారదర్శకత, బ్లాక్ మార్కెట్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తూ జాతీయ స్థాయిలో అనుసరించదగిన నమూనాగా నిలుస్తోందని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఫెరారీ కారు బీభత్సం

**చట్టం ;** నగరంలోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఫిబ్రవరి 22వ తేదీన మధ్యాహ్నం ఓ ఫెరారీ స్పోర్ట్స్ కారుబీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. అతివేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను దాటి అవతలి రోడ్డులోకి దూసుకెళ్లింది. ఎదురుగా వస్తున్న కార్లు, బైకులను ఢీకొట్టింది. ఈ ఘటనకు చెందిన సీసీటీవీ వీడియో రిలీజైంది. జూబ్లిహిల్స్ రోడ్ నెం.45 లో నటుడు నందమూరి బాలకృష్ణ నివాసం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. సుమారు 4 కోట్ల ఖరీదైన ఆ ఫెరారీ కారు.. ఇ.వెంకట రాజా రెడ్డి పేరుమీద రిజిష్టర్ అయి ఉన్నది.

# రంగంపేటలో రంగనాయక స్వామి ఉత్సవాలు

**శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో పూజ**



**చట్టం కొల్చారం :** మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామం వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేటలో 17 వందల శతాబ్దంలో రెడ్డి రాజుల కాలంలో నిజాం రాజులచే ఆడపులిగా పిలవబడ్డ రాణి శంకరమ్మ దత్తత పుత్రుడైన సదాశివరెడ్డి కాలంలో ఆలయం నిర్మించబడినదిగా చరిత్ర ద్వారా తెలియవ స్తుంది. ఇక్కడి స్వామి వారి విగ్రహం పూర్తిగా శ్రీరంగంలోని స్వామివారిని పోలి ఉండడం కనిపిస్తుంది. స్వామి వారి పక్కనే 12 మంది ఆళ్వార్లు కనిపిస్తారు. శ్రీరంగం నుంచి మహా ప్రసాదాన్ని తీసుకువచ్చి, అఖండ దీపములచే స్వామివారిని నెలకొల్పారు. పూర్తి రాతి కట్టడం దంగు సున్నంతో నిర్మించబడ్డ దేవాలయం కొంతమేర దెబ్బ తినడం జరిగింది. దీంతో భక్తుల సహకారంతో రంగనాయక భజన మండలి, ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టి పునర్నిర్మాణం గావించారు. పూజా కార్యక్రమాలు.. సంప్రోక్షణ కార్యక్రమం రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పూజారుల ద్వారా పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. గురువారం 26న గణపతి పూజ, పుణ్యాహవచనం, వాస్తు హోమం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుంది. 27న శుక్రవారం వేద పారాయణం ద్వారా తోరణ, విష్ణు సహస్ర పారాయణం పూజాది కార్యక్రమాలు 28న శనివారం ధ్వజ కుంభ ఆరాధన, మహా పూర్ణాహుతి, విగ్రహ మూర్తి స్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి మూడు రోజుల పాటు నిత్య హోమం జరగనుంది. ఇందుకు సంబంధించి ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ బ్రాండ్

- **నెరవేరుతున్న సొంతింటి నిర్మాణం కల**
- **సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**



**చట్టం, నారాయణరావుపేట :** నారాయణరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన బిట్ల నర్మదా-యాదగిరి కుటుంబం నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన పేద కుటుంబాలకు గౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని అన్నారు. పేదలకు ఇల్లు కేవలం ఆశ్రయం మాత్రమే కాకుండా ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బుగ్గ రాజేశ్వర ఆలయ చైర్మన్ బాగన్నగారి కరుణాకర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, నారాయణరావుపేట గ్రామ అధ్యక్షుడు బిట్ల శ్రీనివాస్, నాయకులు ఎర్ర మహేందర్, టీఎంపీస్ జిల్లా అధ్యక్షుడు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, మేరుగు రాజు, కృష్ణమూర్తి, అజ్మాత్, బుస్సా వంశీ, పిల్లి నర్సింహులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శంషాబాద్ పీహెచ్సీని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి



**చట్టం, శంషాబాద్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంషాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మరియు పరిసర ప్రాంతాల్లో వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు విస్తరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. ప్రస్తుతం ఉన్న పీహెచ్సీ పరిమిత సౌకర్యాలతో కొనసాగుతుండటంతో అత్యవసర పరిస్థితుల్లో స్థానికులు దూర ప్రాంతాల ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. పీహెచ్సీని 30 పడకల ఆసుపత్రిగా విస్తరించితే తక్షణ చికిత్స, ప్రసూతి సేవలు, అత్యవసర వైద్యం వంటి సేవలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన నిధులు మంజూరు చేసి ఆసుపత్రి స్థాయి పెంపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రాబోయే మూడేళ్లలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే జారే




**చట్టం అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించి వినాయకపురం, ఆసుపాక, నందిపాడు, కోయరంగాపురం, గుమ్మడపల్లి, బచ్చువారిగూడెం, నారాయణపురం, గాండ్లగూడెం, అనంతారం, మల్లాయిగూడెం, కేశప్పగూడెం, ఊట్లపల్లి, అశ్వారావుపేట మున్సిపాలిటీ, పాతనారవారిగూడెం, మద్దికొండ గ్రామ పంచాయితీల పరిధిలో వివిధ గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పూర్తి చేసిన సీసీ రోడ్లను అధికారికంగా ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగా నిర్మించబోయే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని స్వయం సహాయక సంఘాల కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. అన్ని రంగాలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, పంచాయతీరాజ్ డిఈ శ్రీధర్, ఏఈ అక్షిత, ఆర్డబ్ల్యూఎస్ డిఈ సాల్మన్, ఏఈ సతీష్, అంగన్వాడీ అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిబుల్ లో ఐటీ లో ఇంజనీరింగ్ విద్యార్థిని బలవన్మరణం

- ప్రియుడు మృతితో కళాశాలలో ప్రియురాలు మృతి
- గుట్టు చప్పుడు లేకుండా మృతదేహం బైంసా ఆసుపత్రికి తరలింపు
- ఇంకా కొనసాగిస్తున్న మరణతాండవం పేరెంట్స్ కమిటీ అధ్యక్షుల మనోవేదన

**చట్టం, బాసర :** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక గ్రామీణ పేద నిరుపేద విద్యార్థుల కోసం ప్రతిష్టించిన నిర్మల్ జిల్లా బాసర ట్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ విద్య అందే విధంగా నిర్మించబడ్డ ఆర్జీయూకేటీ కళాశాలలో బుధవారం విషాద ఛాయలు నెలకొన్నాయి. బాసర ట్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని బుధవారం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పాఠశాలలో విషాదం నింపింది వనపర్తి జిల్లాకు చెందిన వసంత (21) గత మూడేళ్లుగా బాసర ట్రిబుల్ ఐటీ లో చదువుతుంది బుధవారం ఉదయం 10 ప్రాంతంలో హాస్టల్ గదిలోని ఒంటరిగా ఉన్న సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు ఒడిగట్టునట్లు పోలీసులు తెలిపారు ప్రస్తుతం బాసర ట్రిపుల్ ఐటీ ఇంజనీరింగ్లు ఈసీఈ కోర్స్ మొదటి సంవత్సరం చదువుతున్న వసంత రెండు మూడు రోజులుగా మోనోవేదనకు గురైనట్లు తెలిసింది ఆమె ఉరివేసుకొని మృతి చెందిన ఘటన సమాచారం మధ్యాహ్నం వరకు బాసర ట్రిబుల్ ఐటీ యజమాన్యం బయటకు రానివ్వకుండా మృతదేహాన్ని గుట్టుచప్పుడు లేకుండా పోస్టుమార్టం నిమిత్తం బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ విషయం వసంత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు వసంత ఆత్మహత్య ఘటన బాసర ట్రిబులిటీ కళాశాలలో తోటి విద్యార్థిని విద్యార్థులతో పాటు విషాదం నింపింది పోస్టుమార్టం వద్ద స్నేహితులు భారీగా తరలివచ్చారు దీనితో ఆ ప్రదేశం కన్నీటి పర్యాంతమై విద్యార్థిని విద్యార్థులు కన్నీరు మున్నీరు చేసుకుంటున్నారు.

**ఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ**


బాసర ట్రిబుల్ ఐటీ లో ఉదయం ఇంజనీరింగ్ విద్యార్థిని వసతి గృహంలో ఫ్యాన్ తో ఉరివేసుకొని మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల బైంసా ఎస్పీ అవినాష్ కుమార్ తో పాటు పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ట్రిబుల్ ఐటీ కళాశాల అధికారులకు మరణాన్ని గల విషయాలను తెలుసుకొని అరచేశారు. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తూ త్వరలోనే మృతి చెందిన విద్యార్థిని యొక్క సమాచారాన్ని వెల్లడిస్తామని తెలిపారు.

***మరణానికి గల కారణం ఏంటి..? అని పలువురు ఆశ్చర్యపోతున్నారు***

బాసర ట్రిబుల్ ఐటీ లో బిటెక్ ఇంజనీరింగ్ సెకండియర్ చదువుతున్న వసంత విద్యార్థిని బాలికల హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకాలం రేపింది వసంత ఆత్మహత్యకు చదువుల ఒత్తిడి కారణమా..? లేక కుటుంబ సమస్యల..? తోటి విద్యార్థులంతా ఆందోళన చెందుతున్నారు ఈ సమయంలో పోలీసులు కొత్త విషయం చెప్పడంతో విద్యార్థులు అగ్రహం వ్యక్తం చేసి ఆత్మహత్యకు సరైన కారణమేమిటో చెప్పాలని డిమాండ్ చేస్తూ బీసీ చాంబర్ వద్ద ముట్టడించారు దీంతో కళాశాల ఆవరణలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. వసంత ఆత్మహత్య కేసులు పోలీసులు అనుమానించిన కారణం ఏంటి..? వసంత ఆత్మహత్య కేసులో పోలీసుల సంచలన విషయాలు బయటపెట్టినట్లు తెలుస్తుంది గణేష్ అని యువకుడుతో వసంత గత ఐదేళ్లుగా ప్రేమ వివరములు ఉన్నట్లు సమాచారం నిన్న మంగళవారం రాత్రి గణేష్ నుంచి ఫోన్ కాల్ రాగా ఆ తర్వాత ఆమె మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు ఆ తర్వాత ఫోన్ కాల్స్ వాట్సాప్ బ్లాక్ చేసినట్లు గుర్తించారు గణేష్ నిన్న రాత్రి హైదరాబాద్లోని హాస్టల్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. గణేష్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న వసంత నిన్న రాత్రి కత్తితో చేతికి మెడకు ఘాట్లు పెట్టుకొని ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆ తర్వాత యమునా గర్ల్స్ హాస్టల్లో తన గదిలో ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు అయితే విద్యార్థులు మాత్రం వసంత ఆత్మహత్యపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఆమె చేతులు మెడపై గాయాలు ఉండడంతో ఏం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు పోలీసులు విసి మాత్రం వసంత మనోవేదనతోనే చనిపోయినట్లు చెప్తున్నారు కాగా గణేష్ చివరి చేసిన ఫోన్ కాల్తో గణేష్ ఏం చెప్పాడు ప్రేమ పెళ్లికి పెద్దలు ఒప్పుకోకపోవడమే కారణమా బంధువులే అయినా ఎందుకు దూరం పెట్టాలనుకున్నారు అన్న కోణాల్లో పోలీసులు విచారణ చేస్తూ దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రియుడు మృతితో ప్రియురాలు కళాశాలలో ఆత్మహత్య**

ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకున్నారు నూరేళ్లు కలిసి బతకాలని కలలు కన్నారు కానీ వీధి ఆడిన వింత నాటకంలో ఆ ఇద్దరి ప్రేమప్రయాణం చివరకు స్మశానవాటికలోని ముగిసింది. బాసర ట్రిబుల్ ఐటీ విద్యార్థిని వసంత మృతి కేసులో బాయ్ ఫ్రెండ్ గణేష్ మృతికి పాల్పడుతున్న వార్త విన్న గంట వ్యవధిలోని వసంత కూడా ప్రాణం తీసుకుంది. నిర్మల్ జిల్లా బాసరట్టులో ఇంజనీరింగ్ చదువుతున్న వసంత మృతిపై పోలీసుల ప్రాథమిక దళితులు సంచలన విషయాలు బయటపడుతున్నాయి. ప్రేమ వ్యవహారం విఫలం కావడంతో వసంత ఆత్మహత్యకు పాల్పడిందని తెలుస్తుంది వనపర్తి జిల్లా పాన్కాల్ మండలం అన్నారం తండాకు చెందిన వసంత సిరియా తాండకు చెందిన గణేష్ అనే యువకుడు ప్రేమించుకుంటున్నారు త్వరలోనే పెళ్లి చేసుకోవాలనుకున్నారు ఇద్దరు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారైనా కానీ ఇరు కుటుంబాలు వీర ప్రేమగా వరం ఇష్టం లేకపోవడంతో గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి గత రాత్రి కూడా గణేష్తో ఫోన్లో మాట్లాడింది వసంత. ఇంతలోని ఏమైందో తెలియదు కానీ వసంతం ఫోను బ్లాక్ చేశాడు గణేష్ వాట్సాప్ ను బ్లాక్ చేయడంతో మరింత మనోవేదనకు గురై చివరకు ఆత్మ



హత్య చేసుకుంది. కళాశాలలో కౌన్సిలర్ల లోపమే విద్యార్థులకు శాపం గా మారింది బాసర ట్రిబుల్ ఐటీ కళాశాలలో ప్రతి సంవత్సరం ఐదు నుంచి ఏడు వరకు ఏదో కారణాల వలన విద్యార్థిని విద్యార్థులు చనిపోతున్నారు కళాశాల ప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు 30కు పైచిలుకు విద్యార్థిని విద్యార్థులు నేలరాలాయి దీనికి కారణం కళాశాలలు ఇద్దరు మాత్రమే విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారు ఉండటంతో గతంలో కౌన్సిలింగ్ అధ్యాపకుల కోసం తూతూ మంత్రంగా అధికారులు చెప్పడంతో ఇప్పటివరకు భర్తీ కానీ కౌన్సిలింగ్ విధానం దీనికి నిదర్శనంగా చెప్పుకోవచ్చని కొందరు తమ తమ ఆవేదన వెలుబుస్తున్నారు. మరణతాండవంగా మారిన బాసర ట్రిబుల్ ఐటీ కళాశాలబాసర ట్రిబుల్ ఐటీలో మాత్రం ప్రతి సంవత్సరం ఏదో కారణాల వలన విద్యార్థిని విద్యార్థులు మృతి చెందడం మృతి చెందిన తర్వాత విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియకుండా అదేవిధంగా మీడియా కు కూడా తెలియకుండా గుట్టుచప్పుడు రానీయకుండా మృతదేహాన్ని నేరుగా ప్రభుత్వ బైంసా నిర్మల్ ఏరియా ఆసుపత్రులకు తరలించి పోస్టుమార్టం చేయడం గమనరంగా మారింది. దీనితో కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులతో పాటు సభ్యులు అగ్రహానికి లోనై ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరువృతం కాకుండా చూడాలని తమ మనోవేదనతో తెలుపుతున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**చట్టం /పరకాల:** పరకాల మున్సిపల్ పరిధిలోని 7వ వార్డుకు చెందిన దొమ్మటి ప్రసంగి, 18వ వార్డుకు చెందిన ఒంటెరు సమ్మయ్యలు అనారోగ్యంతో మృతి చెందారు. వారి పార్థివ దేహాలను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారితో పాటు బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు, 18వ వార్డు అధ్యక్షులు కేకు రఘుపతి, 7వ వార్డు అధ్యక్షులు ఉడుత సుమన్, ఉపాధ్యక్షులు గునిగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఫరీద్ పేట్ గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏఎస్పీ చైతన్య రెడ్డి





**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** ఫరీద్ పేట్ గ్రామంలో నూతన పాలకవర్గం సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ కోల బాలాగౌడ్ పాలక వర్గ సభ్యులకు మాచారెడ్డి ఎస్సై అనిల్ గత నెలలో గ్రామంలో జరిగే నేరాలు,దొంగతనాల నివారణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పగా ఎస్సై సూచన ప్రకారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కామారెడ్డి ఎస్పి చైతన్య రెడ్డి సీసీ కెమెరాలు ప్రారంభించడం జరిగింది. ఒక్క సీసీ కెమెరా వంది మంది పోలీస్ లతో సమానం అని సర్పంచ్ అన్నారు. అడిగిన వెంటనే నేరాల నియంత్రణ కొరకు సీసీ కెమెరాలు పెట్టించిన ఫరీద్ పేట్ సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ కోల బాలాగౌడ్, పాలక వర్గ సభ్యులను మరియు గ్రామ ప్రజలను అభినందించారు. అలాగే సర్పంచ్ తన కూతురు, నాన్న స్మారకర్తం నిర్మించిన గ్రంథాలయం ను సందర్శించారు. ఎస్పి చైతన్య రెడ్డి , ఎస్సై అనిల్ ను శాలువా కప్పి సన్మానించారు. ఫరీద్ పేట్ గ్రామం అన్నీ రంగాల్లో ముందుకు దూసుకుపోతుందని ప్రశంసించారు. ఇందులో పంచాయతీ సెక్రెటరీ లావణ్య, వార్డ్ మెంబర్స్ తమ్మడి స్వామి,జానపల శ్రీకాంత్, పెర్మండ్ల నర్సింలు,మేకల మహేశ్వరీ రాజు, కమటం రేఖ సిద్దరాములు, దువ్వాల కళావతి, పరమేష్, బట్టెంకి బాల్ రాజు, బట్ట వెంకట్ రాములు, ఎల్లయ్య, గంగారెడ్డి,కారోబార్ రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ భూమేష్,బట్ట శంకర్, బట్టెంకి భూమయ్య, మేకల భూమయ్య, గోధురి ముత్తయ్య, కటికె రాజు, దేవోల్ల శ్రీకాంత్, బట్ట లక్ష్మి నర్సు,ముత్తయ్య గారి మహేందర్ రెడ్డి,వడ్ల సతీష్, ప్రెస్ దేవోల్ల రాములు మొదలగువారు పాల్గొన్నారు.

## ఇతర శాఖల్లో పనిచేస్తున్న పాత వీఆర్వోలకు సర్వీసు కలపాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు నిరడి శాంతయ్య**




**హైదరాబాద్:** ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న పాత వీఆర్వోలకు గత సేవలను కలపాలని పాత వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నిరడి శాంతయ్య డిమాండ్ చేశారు. ఇటీవల పరీక్షల ద్వారా నియమించబడిన జేపీవోలకు సర్వీసు విలీనం చేసినట్లే పాత వీఆర్వోలకూ అదే విధానం అమలు చేయాలని కోరారు.పలువురు పాత వీఆర్వోలు ప్రస్తుతం వివిధ డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్నప్పటికీ, వారి పూర్వ సేవలను పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయిలో దీర్ఘకాలం సేవలందించిన అనుభవాన్ని గుర్తించి సీనియారిటీ, పదోన్నతులు, వేతన ప్రయోజనాల్లో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో పాటు ఇతర పార్టీల ప్రతిపక్ష నాయకులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు శాంతయ్య తెలిపారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నారాయణరావు పటేల్



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా బోసులే గోపాలరావు పటేల్ కంటి ఆసుపత్రిలో పనిచేసే లవాలే గంగాధర్, ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పై నుండి ప్రమాదవశత్తు తో పడడంతో కాలు, చెయ్యి, విరగడం జరిగింది. వారు ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకోగానే ముధోల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ బుధవారం వెంటనే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని ఇస్తూ మీరు తొందరగా కోలుకోవాలని మళ్లీ వెంటనే కంటి హాస్పిటల్ లో మీరు అందించే సేవలలో మీరు త్వరగా కోలుకోనీ వెళ్లాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గడ్డం సుభాష్, చంద్రకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న విఠల్ రెడ్డి



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గడ్డి గారి పెట్టాల రెడ్డి బుధవారం నియోజకవర్గంలోని ఆయా మండల గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విట్టల్ రెడ్డికి నూతన వధూవరుల బంధువులు శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం విట్టల్ రెడ్డి మాట్లాడుతూ... దాంపత్య జీవితంలో ఇరుగుపొరుగు వారితో కలిసి మెలిసి ఉండి అందరి పట్ల ప్రేమానురాగాలతో ఉండాలని వారు తెలిపారు. నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని తమ దివ్య ఆశీస్సులను అందించారు. వీరి వెంట బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, భాషటి రాజన్న, కార్యకర్తలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛభారత్ పై అవగాహన కల్పించాలి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం రోజు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛభారత్ పై అవగాహన కల్పించాలని విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ శాఖ ఆధ్వర్యంలో ఏంఈఓ పింజ రాజ గంగారం, కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల అటెండెన్స్, మార్క్స్ పట్టిక, ఎక్స్ట్రా కరిక్యూలర్ ఆక్టివిటీస్ చేయవలసిందిగా తెలిపారు. విద్యార్థులను స్వచ్ఛ స్కూల్, స్వచ్ఛ భారత్ అభియాన్, స్వచ్ఛ భారత్ గురించి చెప్పి దానిలో భాగస్వామ్యం చేసి నెలకు ఒకసారి స్కూల్ ఆవరణలో స్వచ్ఛ భారత్ చేయవలసిందిగా కోరారు. హరిత హారంలో భాగంగా చెట్లు నాటించే ప్రయత్నం చెయాలనీ నేటి బాలలే రేపటి పౌరులు, విద్యార్థులకు మొదటి గురువు ఉపాధ్యాయుడు, పిల్లలను విద్యావంతులుగా, బుద్ధి మంతులుగా తీర్చిదిద్దాలని, వారిలో ఆత్మ స్థైర్యన్నీ నింపి అలాగే పిల్లలలో తల్లీ తండ్రుల పట్ల, సమాజం పట్ల, దేశం పట్ల గౌరవం పెంపొందించే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా విశేష సంపర్క ప్రముఖ్ అల్జపూర్ అక్షయ్, నగర కార్యదర్శి కొంగి రవి, సహా కార్యదర్శి మగ్గిడి అజయ్, సేవ ప్రముఖ్ ప్రేమ్, సురక్ష ప్రముఖ్ ప్రవీన్, బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** జిల్లాలో ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ,విద్యార్థుల హాజరు శాతం,హాల్ టికెట్ల తనిఖీ తదితర అంశాలను ఆయన పరిశీలించారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని,మాల్ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు తీసుకురాకుండా చూడాలని,సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు.
కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలాం ,తహసిల్దార్ హిమబిందు, ప్రిన్సిపల్,తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- మెదక్ టౌన్‌లో పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ ఎస్. మహేందర్



**చట్టం మెదక్ ప్రతినిధి :** జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో మెదక్ టౌన్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద అమలు చేస్తున్న భద్రతా చర్యలు, పోలీస్ బందోబస్తు, మెడికల్ ఎమర్జెన్సీ సదుపాయాలు, విద్యార్థులకు కల్పించిన కనీస వసతులను ఆయన సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144) అమలులో ఉంటుందని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులుగా తిరగడాన్ని పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నందున, కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. తల్లిదండ్రులు మరియు ప్రజలు పోలీసు శాఖకు సహకరించి పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ప్రమాదం వెనుక ఓ కుటుంబం కన్నీరు

- ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం
- తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్





**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని మక్కా రాజిపేట్ గ్రామంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాలు అవగాహన సదస్సు నివారించడం, హెచ్ పి పెట్రోల్ పంప్ దగ్గర. ప్రమాదాల్లో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన “Arrive Alive రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తూప్రాన్ డి.ఎస్.పి మాట్లాడుతూ, దేశంలో రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయని అన్నారు. భారతదేశంలో ప్రతి రోజు సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, గత సంవత్సరం దేశ వ్యాప్తంగా 1.6 లక్షల మంది మృతి చెందగా, సుమారు 3 లక్షల మంది గాయపడ్డారని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ద్విచక్ర వాహనాలకు సంబంధించిన వేనని అన్నారు. ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అంశాలను . ప్రతి సంవత్సరం నమోదయ్యే హత్యల సంఖ్యతో పోలిస్తే, రోడ్డు ప్రమాదాలు ఎన్నో రెట్లు ఎక్కువ ప్రాణాలను తీసుకుంటున్నాయని, ఇది ప్రజల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని అన్నారు. ప్రముఖుల కుటుంబాలు కూడా రోడ్డు ప్రమాదాల బాధను అనుభవిస్తూనాయని, ప్రమాదాల ముందు ఎవరూ అతీతులు కారు అనే విషయాన్ని ఇది స్పష్టం చేస్తోందని తెలిపారు. ఇటీవల శంకర్‌పట్ మండలంలో ఒకే బైక్ ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటన సమాజానికి గట్టి హెచ్చరికగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు డి.ఎస్.పి విజ్ఞప్తి చేస్తూ, ద్విచక్ర వాహనాలు నడిపే రైడర్, పిలియన్ ఇద్దరూ ISI ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అలాగే అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని, ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయకూడదని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు విధి కాదని, మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ, మన కుటుంబాల భద్రత కోసం, మన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్, కోరారు. చివరగా విద్యార్థులతో రోడ్డు భద్రత అవగాహనా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఏ ఎస్ ఐ బిఖ్యా నాయక్, వెంకటేష్, పోచయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ జే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత రేషన్ కిట్స్ పంపిణీ



**చట్టం ప్రతినిధి కామారెడ్డి;** ఆర్ జే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఉచిత రేషన్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కామారెడ్డి ప్రముఖ వైద్యులు డాక్టర్ జమాల్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఉచితంగా రేషన్ పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రంజాన్ మాసం ప్రత్యేకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. నిరుపేదలకు గతంలో ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహించామన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మైనార్టీ ప్రతినిధులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం / పరకాల;** ఆత్మకూరు మండలం మల్కపేట గ్రామంలో బుధవారం మహిళా సమైక్య భవనానికి భూమిపూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించేందుకు మహిళా సమైక్య భవనం కీలక వేదికగా నిలుస్తుందన్నారు.మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,మహిళా శక్తి ద్వారా వడ్డీ లేని రుణాలు,పెట్రోల్ బంక్‌లు,ఆర్టీసీ బస్సులు,సోలార్ ప్లాంట్లు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చట్టం / పరకాల ;** పెద్దాపురం గ్రామంలో ఇటీవల మరణించిన మారేడు గోడ బిక్షపతి కుటుంబానికి గౌడ కులస్తులకు 20 సంవత్సరాల నుండి సేవలు అందించిన బిక్షపతి కుటుంబానికి రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర స్వామి గౌడ సంఘం తరపున 21 532 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కక్కర్ల సాంబయ్య ఉపాధ్యక్షులు గట్టు వేణు గౌడ్ మాజీ జెడ్పిటిసి రాధిక రాజు ఆత్మకూర్ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ కక్కర్ల బాలకృష్ణ బత్తిని జగన్ బత్తిని వీరస్వామి కక్కెర్ల కుమారస్వామి చిన్న కక్కెళ్ళ నాగేష్ గౌడ్ రాజు గౌడ్ కుమారస్వామి తడక భాస్కర్ బబ్బులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న ధర్పల్లి తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఇసుక వేలం పాట



**చట్టం ధర్పల్లి;** ధర్పల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఈనెల 27న సుమారు 200 ట్రాక్టర్ల ఇసుకను, ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఓన్నజిపేట్ కొట్టాలపల్లి గ్రామాల్లో అక్రమంగా డంపు చేసిన 200 ట్రాక్టర్ల ఇసుకను పట్టుకొని సీజ్ చేసినామని తెలిపారు. ఆ ఇసుకనే వేలం వెయ్యనున్నట్లు తెలిపిన ఆయన, మండలంలోని ఏ గ్రామం వారైనా ఆసక్తి కలవారు వేలం పాటలో పాల్గొనవచ్చని సూచించారు.


## ఏఫ్ ఎల్ ఎన్ అసెస్మెంట్ సర్వే ను పరిశీలించిన జిల్లా అధికారి



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండలంలోని పలు పాఠశాలలలో FLN అసెస్మెంట్ సర్వే ను బుధవారం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలోని లింగంపేట బాలికల ప్రాథమిక పాఠశాల, నాగారం ప్రాథమిక పాఠశాల, నల్లమ డుగు ప్రాథమిక పాఠశాలలలో FLN అసెస్మెంట్ ను FIELD INBESTIGATOR లు ఏ విధంగా చేస్తున్నారో ఆయన పర్యవేక్షించారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కు సహకరించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. వచ్చే నెలలో 3 వ తరగతి విద్యార్థులకు జరగబోయే FLS(FOUNDATIONAL LEARNING STUDY) కి విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. 3 వ తరగతి విద్యార్థులకు మాక్ టెస్ట్ లు నిర్వహించి, scert ITEM bank సాధన చేయించాలని ఆయన కోరారు. ఈ పర్యవేక్షణ లో స్థానిక మండల విద్యాశాఖాధికారి శౌకత్ అలీ, FLN రిసోర్స్ పర్సన్ అఖిల్, CRP సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యుడు పవర్ రామారావు పటేల్ బుధవారం మంచి ముహూర్తం సందర్భంగా నియోజకవర్గంలోని పలు మండల గ్రామాల్లో నిర్వహించిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాంపత్య జీవితంలో సుఖదుఃఖాలు సహజమని, పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. ఇరుగుపొరుగు వారితో కలిసిమెలిసి జీవిస్తూ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వివాహ వేడుకల అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనంలో ఎమ్మెల్యే అందరితో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో బంధువులు శాలువాతో సత్కరించారు.

## మానవత్వంతో పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**చట్టం, లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం అవర్గ గ్రామానికి చెందిన ఎం. చిన్నయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, 200021 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి, రూ.11 వేల ఆర్థిక సాయం అందించారు. స్నేహితుని అకాల మరణంతో విషాదంలో మునిగిపోయిన చిన్నయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. బుధవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు భరోసా ఇచ్చారు. వారి కష్టకాలంలో తోడుగా నిలవడం ద్వారా గొప్ప మానవత్వాన్ని ప్రదర్శించారు. తక్షణ సహాయంగా, పూర్వ విద్యార్థుల బృందం రూ.11,000 నగదును బాధిత కుటుంబానికి అందజేసింది. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత ఉపశమనాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో జాదవ్ మారుతి రావు, ఆనంద్, గంగారెడ్డి, సాయన్న, రాజశేఖర్ వంటి పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. వారి సమష్టి కృషితోనే ఈ సహాయ చేయడంతో స్నేహితుని బంధువులు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు.

## పాత దేవస్థానం ఆలయలో 56 వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**మొదటి రోజు మంగళవారం రాత్రి అంకురార్పణ పూజ**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణంలోని పారుపల్లి వీధిలో శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానం ఆలయంలో 56 వ వార్షిక బ్రహ్మోత్సవాలు మొదటి రోజు మంగళవారం రాత్రి అంకురార్పణ పూజ కార్యక్రమము ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఋత్వికులు మాట్లాడుతూ హిందూ ధర్మశాస్త్రాల ప్రకారం, ఏదైనా శుభకార్యం లేదా ఆలయ ఉత్సవాలు (ముఖ్యంగా బ్రహ్మోత్సవాలు) ప్రారంభించే ముందు చేసే అత్యంత ముఖ్యమైన ప్రక్రియ 'అంకురార్పణ'. 'అంకుర' అంటే మొలక అని, 'అర్పణ' అంటే సమర్పించడం అని అర్థం. అంటే విత్తనాలను మొలకెత్తించి దైవానికి సమర్పించడం. దీని వెనుక ఉన్న విశేషాలు మరియు ఆధ్యాత్మిక అర్థం ఇక్కడ ఉంది:అంకురార్పణ విశేషాలు కార్య సిద్ధి: సంకల్పించిన పని ఎటువంటి విఘ్నాలు లేకుండా, విజయవంతంగా పూర్తి కావాలని కోరుతూ ఈ పూజ చేస్తారు. సృష్టికి చిహ్నం: విత్తనం మొలకెత్తడం అనేది సృష్టికి, పెరుగుదలకు మరియు సంపూర్ణత్వానికి సంకేతం. మనం చేసే పని కూడా ఇలాగే వృద్ధి చెందాలని దీని భావం. పాలికల పూజ: మట్టితో చేసిన పాత్రలలో (వీటిని పాలికలు అంటారు) పుట్టమన్ను పోసి, అందులో నవధాన్యాలను నాటుతారు. ఈ పాత్రలను చంద్రుడికి ప్రతీకగా భావిస్తారు. సోమ (చంద్ర) ఆరాధన: శాస్త్రాల ప్రకారం ఓషధులకు (మొక్కలకు) అధిపతి చంద్రుడు. అందుకే అంకురార్పణను సూర్యాస్తమయం తర్వాత, చంద్రుడి సాక్షిగా నిర్వహిస్తారు. చంద్రుని అనుగ్రహం వల్ల ధాన్యాలు మొలకెత్తినట్లే, మన సంకల్పం కూడా ఫలించాలని ప్రార్థిస్తారు. పూజా విధానం ముఖ్యాంశాలు భూమి పూజ: పుట్టమన్ను తీసుకువచ్చేటప్పుడు భూదేవికి పూజ చేస్తారు. నవధాన్యాలు: వరి, యవలు, పెసలు, మినుములు, నువ్వులు వంటి తొమ్మిది రకాల ధాన్యాలను నానబెట్టి పాలికలలో వేస్తారు. దిక్పాలకుల ఆహ్వానం: అష్టదిక్పాలకులను ఆహ్వానించి, ఆ విత్తనాలు చక్కగా మొలకెత్తేలా చూడమని కోరుకుంటారు. దీని ప్రాముఖ్యత ఒకవేళ అంకురార్పణలో వేసిన విత్తనాలు బాగా మొలకెత్తితే, ఆ తర్వాత జరిగే ఉత్సవం లేదా కార్యం అత్యంత వైభవంగా, విజయవంతంగా జరుగుతుందని భక్తుల నమ్మకం. తిరుమల బ్రహ్మోత్సవాల వంటి పెద్ద ఉత్సవాల్లో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది. వైదిక నిర్వహణ వైద్య కృష్ణమాచారి ఆలయ అర్చకులు కల్వకుంట్ల వెంకట నరసింహ చార్యులు చే నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమములో అధ్యక్షులు గంప శ్రీనివాస్, అధ్యక్షులు డా. మాంకాల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కోర్తివాడ శ్రీనివాస్, కోశాధికారి అర్వపల్లి గౌరీశంకర్, కార్యకలాపాల అధ్యక్షులు పుల్లూరి శివకుమార్, యాదా శ్రీనివాస్ ఉపాధ్యక్షుకు కాసనగొట్టు సంతోష్, యం ఆర్ ప్రవీణ్ లతో పాటు కార్యవర్గ సభ్యులు సభ్యులు సేవకులు కాపర్తి దుర్గయ్య, పుల్లూరు శశాంక్, అర్వపల్లి హరికిరణ్, జిల్లా బాలయ్య, మర్యాల వీరేశం. శ్రీనివాస్, మాంకాల సంతోష్ కుమార్, దామోదర్, కిషన్, రమేష్, మోనయ్య, మణిచంద్, నగేష్, శ్రీకాంత్, మల్లేశం,మహిళా గోష్టి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**మహాశివరాత్రి సందర్భంగా రూ. 5,93,453 ఆదాయం**

**చట్టం నారాయణరావుపేట :** నారాయణరావుపేట మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం రూ. 5,93,453 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి వెల్లడించారు. మహాశివరాత్రి పురస్కరించుకుని నిర్వహించిన వేలంపాట, అన్నదానం హుండీ, కట్నాలు, ప్రసాదాల విక్రయం మరియు హుండీ లెక్కింపు ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు తెలిపారు. దేవస్థానానికి వచ్చిన మొత్తం ఆదాయాన్ని దేవాదాయ శాఖ బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ బాగన్నగారి కరుణాకర్ ముదిరాజ్, ఏఎస్ఐ కిష్టయ్య, ఈవో శ్రీధర్ రెడ్డి, ఆలయ పూజారి సీతారామ శర్మ, డైరెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవులు బలంగా తాకి, ట్రాక్టర్ ఢీకొని మహిళా అక్కడికక్కడే మృతి



**చట్టం న్యూస్ రామకృష్ణాపూర్:** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ రోడ్డులో ట్రాక్టర్ ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి సంఘటనా స్థలంలో ఉన్న స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి పట్టణం రెండవ జోన్ పోచమ్మ బస్తికి ఏరియాకు చెందిన చంటి మల్లేశ్వరి అనే మహిళా ఓ సింగరేణి కార్మికుడి వాహనం మీద లిఫ్ట్ పై మంచిర్యాల వైపు నుండి రామకృష్ణాపూర్ దారి మార్గం గుండా మందమర్రికి వెళుతుండగా... భగత్ సింగ్ నగర్ ఏరియాకు చేరుకోగానే నడి రోడ్డుపై రెండు ఆవులు పోట్లాడుతుండగా మల్లేశ్వరి కూర్చున్న టూ వీలర్ వాహనానికి ఆవులు బలంగా తాకడంతో ఆమెకు ఎదురుగా అతివేగంగా వస్తున్న మట్టి పూడికల ట్రాక్టర్ వెనుక టైరు కింద పడిపోగా ఆమె తలకు అతి బలంగా ఢీ కొట్టడంతో మెదడు నుజ్జు నుజ్జు అయ్యి నడి రోడ్డుపై పడి పోవడంతోఅక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు ఎస్సైకు వివరించారు. మృతి చెందిన మల్లేశ్వరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతురాలికి కూలి పని చేసే భర్త, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిసింది. ఆమె తమ్ముడు మధు (చిత్రకారుడు) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ పేర్కొన్నారు.

**మానవత్వంతో స్పందించిన పోలీసులు, వీడియో జర్నలిస్ట్...**

ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన చంటి మల్లేశ్వరి మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ప్రైవేట్ అంబులెన్స్ రాగా ఆమె మృతదేహాన్ని దాంట్లో ఎక్కించడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో అక్కడే విధుల్లోఉన్న పోలీసులు హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుల్ వెంకటేష్ ఈ ఘటనకు సంబంధించి వార్త సేకరణ కోసం వచ్చిన మంచిర్యాల సిటీ కేబుల్ వీడియో జర్నలిస్ట్ ఎరుకల బుచ్చిబాబు తమ మానవత్వం చాటుకొని అంబులెన్స్ లో మృతదేహాన్ని ఎక్కించారు. దీంతో అక్కడ ఉన్న స్థానికులు వారిపై వర్షం వ్యక్తం చేశారు.


# పదోతరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
- **హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కార్యక్రమం**



**చట్టం /హనుమకొండ;** పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కార్యక్రమం( ఓరియంటేషన్ ప్రోగ్రాం ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై డీఈవో గిరిరాజ్ గౌడ్, ఏసీజీఈ భువనేశ్వరి, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సుదర్శన్ రావు, రాంధన్ లు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలకు కేటాయించిన పాఠశాలలను నియామక ఉత్తర్వులు తీసుకున్న చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు సందర్శించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో ఏవైనా అదనపు వసతులు అవసరమైనట్లయితే డీఈవో కు వాటి వివరాలు అందజేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో ఫర్నిచర్, తాగునీరు, టాయిలెట్స్ బాగుండేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని, ఏయే సెంటర్లకు వెళ్తారనే వివరాలను అందజేయాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా ఆ శాఖ అధికారులకు తెలియజేయాలని డీఈవోకు సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, అధికారులు సమన్వయంతో వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషితో జిల్లాలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది



- **అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం**
- **ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**చట్టం / పరకాల ;**ఆత్మకూరు మండలం పెద్దాపురం, గుడెప్పాడు , మల్కాపేట గ్రామాలలో బుధవారం నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## రాష్ట్రస్థాయిలో ట్రిబుల్ ఐటీ విద్యార్థుల ప్రభంజనం




**చట్టం, బాసర :** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) బాసర విద్యార్థులు రాష్ట్రస్థాయి సాంకేతిక పోటీల్లో ప్రతిభ కనబరిచి మరోసారి విశ్వవిద్యాలయానికి గౌరవాన్ని తీసుకువచ్చారు. ప్రముఖ నిర్మాణ సంస్థ Radha TMT ఆధ్వర్యంలో నిర్వహించిన 'రేపటి సృష్టికర్తలు - బిల్డాథాన్2026' పోటీల్లో ఆర్జీయూకేటీ బాసర విద్యార్థుల జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 100 ఇంజినీరింగ్ కళాశాలలు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో పలు దశల్లో జరిగిన కఠినమైన వడపోత ప్రక్రియ అనంతరం కేవలం ఏడు జట్లు మాత్రమే తుది విడతకు ఎంపికయ్యాయి. ఈ తుది పోటీ ఈ నెల 21న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. తీవ్ర పోటీ నడుమ ఫైనల్స్‌లో CVR Engineering College ప్రథమ స్థానాన్ని సాధించగా, ఆర్జీయూకేటీ బాసర జట్టు రన్నరప్‌గా నిలిచి రూ.1,00,000 నగదు బహుమతిని గెలుచుకుంది.

**హరిత్‌వాస్తు జట్టు వినూత్న ఆవిష్కరణ**


ఆర్జీయూకేటీకి చెందిన 'హరిత్‌వాస్తు' జట్టు "పచ్చటి భవిష్యత్తు కోసం హరిత మరియు స్థిరమైన నిర్మాణం - గ్రీన్ సబ్ స్టేషన్ ఫర్ ఏ గ్రీనర్ ఫ్యూచర్" అనే అంశంపై తమ ప్రాజెక్టును ప్రదర్శించింది. పర్యావరణానికి హాని కలగని నిర్మాణ విధానాలు, సహజ వనరుల సమర్థ వినియోగం, శక్తి సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన నమూనా న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది.

జట్టు సభ్యులు
తాతారి సుమ (జట్టు నాయకత్వం)
సుధాగని కావ్య
కెట్టా కుసుమ
లింగుల్ శ్రుతి
చేత శ్రీ రాఘవ

విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఎస్.కె. ఖలీల్ ప్రత్యేక అభినందనలు అందుకున్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎ. గోవర్ధన్, ఓ.ఎస్.డి. ఇ. మురళీ దర్శన్ మరియు అధ్యాపక బృందం విద్యార్థుల ప్రతిభపై హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని, రాబోయే రోజుల్లో విద్యార్థులు మరిన్ని సాంకేతిక ఆవిష్కరణలతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డా. ఎస్. రణధీర్, ల్యాబ్ ఫ్యాకల్టీ బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక మోటివేషన్ క్లాస్

**కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ**



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలం శెట్పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక మోటివేషన్ క్లాస్ నిర్వహించినట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ తెలిపారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఎలమంచి రామకృష్ణ (హైదరాబాద్)చే కాంప్లెక్స్ పరిధిలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్మల్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లి సంగారెడ్డి పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ బోదించారు. ఈసందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల దృష్య వారిలో పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టి ఇష్టపూర్వకంగా, మానసికంగా వారిని పరీక్షలకు సంసిద్ధులను చేసేలాగా మోటివేట్ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వసుధ, శేషయ్య, శ్రీ సందీప్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు డాక్టర్ ఎలమంచి రామకృష్ణ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం అయింది. ఈ అవకాశం కల్పించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ కు కాంప్లెక్స్ పరిధిలోని ఉన్నత ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తో పాటు సిఆర్పి పడమటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు విధి కాదు, మన నిర్లక్ష్య ఫలితమే

- **రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం**
- **రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను కుంగదీస్తున్నాయి**
- **ప్రతి ప్రమాదం వెనుక ఓ కుటుంబం కన్నీరు**
- **ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం**
- **రోడ్డు ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యత**
- **మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



**చట్టం మెదక్ ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాల్లో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన "Arrive Alive - అరైవ్ ఆలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మెదక్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ రోజు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశంలో రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయని అన్నారు. భారతదేశంలో ప్రతి రోజు సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 1.6 లక్షల మంది మృతి చెందగా, సుమారు 3 లక్షల మంది గాయపడ్డారని తెలిపారు. మెదక్ జిల్లాలో గత సంవత్సరం 287 మంది ప్రాణాలు కోల్పోయి, 631 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని అన్నారు. ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అంశాలను జిల్లా ఎస్పీ వివరించారు. ప్రతి సంవత్సరం నమోదయ్యే హత్యల సంఖ్యతో పోలిస్తే, రోడ్డు ప్రమాదాలు ఎన్నో రెట్లు ఎక్కువ ప్రాణాలను తీసుకుంటున్నాయని, ఇది ప్రజల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని అన్నారు. ప్రముఖుల కుటుంబాలు కూడా రోడ్డు ప్రమాదాల బాధను అనుభవిస్తూనాయని, ప్రమాదాల ముందు ఎవరూ అతీతులు కారు అనే విషయాన్ని ఇది స్పష్టం చేస్తోందని తెలిపారు. ఇటీవల శంకర్‌పట్ మండలంలో ఒకే బైక్ ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటన సమాజానికి గట్టి హెచ్చరికగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ, ద్విచక్ర వాహనాలు నడిపే రైడర్, పిలియన్ ఇద్దరూ ISI ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అలాగే అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని, ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయకూడదని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు విధి కాదని, మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ, మన కుటుంబాల భద్రత కోసం, మన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. చివరగా విద్యార్థులతో రోడ్డు భద్రత అవగాహనా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ మహేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- **నాగర్ కర్నూలు కుమ్మెర జాతరలో పసిపాప హత్య ...మానవత్వానికే మచ్చ**
- **షాద్‌నగర్ చౌరస్తాలో న్యాయం చేయాలని నిరసన**
- **ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ డిమాండ్**



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:-** నాగర్ కర్నూలు జిల్లాలో కుమ్మెర జాతర సందర్భంగా చోటుచేసుకున్న చిన్నారి హత్య ఘటన రాష్ట్రాన్ని కలచివేస్తోందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తక్షణమే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెరలో గుడిలో దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలంటూ కోరిన అమాయక కుటుంబంపై దాడి చేసి, రెండు నెలల పసిపాపను హతమార్చడం అమానుషమని ఖండించారు.ఈ ఘటన మానవత్వానికే మచ్చ తెచ్చిందని, తెలంగాణ సమాజం తలదించుకునే పరిస్థితి తీసుకొచ్చిందన్నారు. పసిబిడ్డపై ఇంత క్రూరత్వం ప్రదర్శించడం దారుణమని, హంతకులకు అండగా నిలిచిన వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కుల వివక్షను నిర్మూలించేందుకు మహనీయులు ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ, ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి దాడులు జరగడం బాధాకరమన్నారు. వివక్షను అరికట్టాల్సిన ప్రభుత్వాలే పరోక్షంగా కులవివక్షను పెంచి పోషిస్తున్నాయనే ఆరోపణలు చేశారు.బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం, నివాస సౌకర్యం కల్పించడంతో పాటు గ్రామంలో అవగాహన సదస్సులు, శాంతి సమావేశాలు నిర్వహించి కులవివక్ష నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. సమాజంలో సమానత్వం, మానవత్వం నిలబెట్టేందుకు అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆకాష్ నాయక్ పిలుపునిచ్చారు.కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి దోషులకు కఠిన శిక్షలు విధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఖమ్మంలో పేదల గుడిసెల కూల్చివేత అమానుషం

**ప్రత్యామ్నాయంగా ఇండ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలి**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ప్రాంతంలోని భూదాన్ భూముల్లో గత పదేళ్లుగా సుమారు 600 గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదల ఇళ్లను బలవంతంగా కూల్చివేయడం తీవ్రంగా ఖండనీయమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటి పాముల వెంకట్రాములు విమర్శించారు. పేదలకు పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాల్సిన ప్రభుత్వమే గుడిసెలను నేలమట్టం చేసి నిరుపేదలను రోడ్డున పడేయడం ప్రజా ప్రభుత్వానికి తగిన చర్య కాదని అన్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా సుమారు 2000 మంది పోలీసులు, రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులు భారీగా మోహరించి మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఉన్నారన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రొక్లేన్లతో ఇళ్లను కూల్చివేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. కనీసం కొంతకాలం గడువు ఇవ్వాలని బాధితులు ప్రాధేయపడినా అధికారులు మానవత్వం చూపలేదని ఆరోపించారు. అప్పులు చేసి కట్టుకున్న ఇళ్లను కళ్లముందే కూల్చివేయడంతో బాధితులు కన్నీటి పర్యంతమయ్యారని తెలిపారు. ప్రజలు నమ్మి ఓటు వేస్తే ఇలా జీవనాధారాన్ని నాశనం చేయడం అన్యాయమని బాధితులు ఆవేదన వ్యక్తం చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇకనైనా ఇటువంటి చర్యలకు స్వస్తి పలికి, తక్షణమే బాధితులకు తాత్కాలిక వసతి కల్పించి, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టి పక్కా గృహాలు అందించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇచ్చి గృహనిర్మాణం చేపట్టాలని, లేనిపక్షంలో పేదల ఆగ్రహాన్ని ప్రభుత్వం ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001.,
and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com